విలేకరులు కావలెను
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్త రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
# తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక

తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107

సంపుటి: 16 | సంచిక : 129 | బుధవారం 09. 9. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00

## కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది 'కాంప్రమైజ్ పాలిటిక్స్'

- ఇరు పార్టీలు ప్రజా సమస్యలను గాలికొదిలేసి రాజకీయ డ్రామాలు
- అసెంబ్లీలో జరుగుతున్న పరిణామాలను చూసి రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారు.
- 'నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తా' అన్న చందంగా వ్యవహరిస్తున్నారు.



తెలంగాణ శాసనసభ సమావేశాల తీరు, అధికార కాంగ్రెస్ , ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ పార్టీల వ్యవహార శైలిపై కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇవాళ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇరు పార్టీలు ప్రజా సమస్యలను గాలికొదిలేసి రాజకీయ డ్రామాలతో ప్రజలను మోసం చేస్తున్నాయని మండిపడ్డారు. అసెంబ్లీలో జరుగుతున్న పరిణామాలను చూసి రాష్ట్ర ప్రజలు అసహ్యించుకుంటున్నారని, నేతల బజారు భాష చూసి నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. 'నువ్వు కొట్టినట్లు చేయ్.. నేను ఏడ్చినట్లు చేస్తా' అన్న చందంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు లాలూచీ రాజకీయాలు చేస్తూ ప్రజలను పిచ్చోళ్లను చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు.

## 22Aపై చర్చకు బీజేపీ సభ్యుల పట్టు..

తెలంగాణ శాసనసభ రెండో రోజు సమావేశాలు తీవ్ర గందరగోళం, వాడీవేడి చర్చల మధ్య ప్రారంభమయ్యాయి. శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు నవీన్ కుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల అంశం సభలో ప్రధాన చర్చనీయాంశమైంది. స్పీకర్‌ను అవమానించేలా ప్రవర్తించిన ఆ ఇద్దరు ఎమ్మెల్సీలపై సభలో కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం తీర్మానం ప్రవేశపెట్టనుంది. ఇక సభా నిర్వహణ సజావుగా సాగేందుకు వీలుగా ప్యానెల్ స్పీకర్లను నియమించారు. కడియం శ్రీహరి, బాలునాయక్, కూనంనేని సాంబశివరావు, కౌసర్‌లను ప్యానెల్ స్పీకర్లుగా ప్రకటించారు. అనంతరం ప్యానెల్ స్పీకర్ స్థానాన్ని అధిష్టించి సభా కార్యక్రమాలను కొనసాగించారు. సభలో స్పీకర్‌కు జరిగిన అవమానంపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడిన అనంతరం, రాష్ట్రంలో తీవ్ర వివాదాస్పదంగా మారిన '22ఏ' నిషేధిత భూముల జాబితా చట్టంపై సభలో తక్షణమే చర్చ చేపట్టాలని బీజేపీ సభ్యులు పట్టుబట్టారు. ఈ సందర్భంగా బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై చర్చించకుండా సభకు పదేపదే విరామాలు ఇస్తున్నారని మండిపడ్డారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల అంశంపై ఇప్పటికే సభలో చర్చించామని, ప్రజాప్రయోజనాలతో ముడిపడి ఉన్న 22ఏ అంశంపై ఎప్పుడు చర్చిస్తారో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

## అర్హత లేని టీచర్ల నియామకం చెల్లదు

హైదరాబాద్ తెలంగాణ వాణి)



దేశంలో ఉపాధ్యాయుల నియామకాలు, సర్దుబాటు ప్రక్రియపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పును వెలువరించింది. అర్హత లేని వ్యక్తులను స్కూళ్లు, కాలేజీల్లో టీచర్లు, ట్యూటర్లుగా నియమించడాన్ని ధర్మాసనం తీవ్రంగా తప్పుబట్టింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మల్య బాగ్చి, జస్టిస్ మోహనాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విద్యా హక్కు చట్టం , నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనల ప్రకారం నిర్దేశిత కనీస అర్హతలు, టెట్ , నెట్ (చీజు) లాంటి అర్హత పరీక్షలు పాస్ కాని వారిని ఏ విద్యా సంస్థలోనూ ఉపాధ్యాయులుగా నియమించడానికి వీలేదని స్పష్టం చేసింది.

## దేశంలో బొగ్గు కొరత భయం లేదు..

### కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్ తెలంగాణ వాణి)
వర్షాకాలం కారణంగా బొగ్గు ఉత్పత్తిలో కొద్దిరోజుల పాటు స్వల్ప అంతరాయం ఏర్పడినా, ప్రస్తుతం దేశంలో ఎలాంటి కొరత లేదని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ ఆయన ఢిల్లీలో జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. బొగ్గు నిల్వలు, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించిన అంశాలపై క్లారిటీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం సుమారు 123 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు అందుబాటులో ఉన్నాయని కిషన్‌రెడ్డి తెలిపారు. ఇది దేశానికి దాదాపు 51 రోజులకు సరిపడా నిల్వలు అని, విద్యుత్ ప్లాంట్లు, ఉత్పత్తి కంపెనీల వద్ద కూడా సుమారు 23 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు.వర్షాలు తగ్గుముఖం పట్టడంతో గత రెండు, మూడు రోజులుగా బొగ్గు ఉత్పత్తి గరిష్ట స్థాయికి చేరిందని మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. బొగ్గు, రైల్వే, విద్యుత్ శాఖలు సమన్వయంతో ఉదయం నుంచి రాత్రి వరకు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాయని తెలిపారు.

## మోదీ హాజరయ్యే సదస్సు.. PMO ఫేక్ ఐడీ, తుపాకీ కలకలం

ముంబయిలో ప్రధాని మోదీ పాల్గొనాల్సిన ఓ కార్యక్రమంలో భద్రతా సమస్య ఎదురైంది. కొన్ని గంటల ముందే సభా ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులను ముంబయి పోలీసులు అరెస్టు చేశారు. అనుమానితుడి వద్ద ప్రధానమంత్రి కార్యాలయం పేరుతో ఫేక్ ఐడీ కార్డు, అతడి బాడీగార్డ్‌గా పేర్కొన్న మరో వ్యక్తి వద్ద తుపాకీని స్వాధీనం చేసుకున్నారు. విషయం తీవ్రత దృష్ట్యా.. ముంబయి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఈ కేసు దర్యాప్తు బాధ్యతను చేపట్టారు. ప్రస్తుతం ఆ ఇద్దరినీ విచారిస్తున్నారు. ముంబయిలోని బాంద్రా- కుర్లా కాంప్లెక్స్‌లోని నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ కార్యక్రమం జరగనుంది. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సును ప్రధాని మోదీ మంగళవారం సాయంత్రం ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో వేదిక సమీపంలో తనిఖీలు చేస్తున్న పోలీసులకు ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు.

# ఎర్రవల్లిలో తీవ్ర ఉద్రిక్తత

- కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద డప్పుల మోతకు కాంగ్రెస్ పార్టీ పిలుపు
- కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వచ్చి డప్పులు మోగిస్తూ నిరసన
- ఫామ్‌హౌస్ సమీపంలోకి కాంగ్రెస్ కార్యకర్తలు దూసుకెళ్లారు.
- ఎక్కిడికక్కడ కాంగ్రెస్ శ్రేణులను బారికేడ్లు, రోప్ పార్టీతో పోలీసులు నిలువరించారు.
- దీంతో పోలీసులు, ఆందోళనకారులకు మధ్య తోపులాట
- పోలీసులు స్పందించి వెంటనే నిరసనకారులను వెనక్కి తీసుకొచ్చారు.
- ఆందోళనకారులను అదుపు చేసే క్రమంలో పలువురు పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి.
- ఎర్రవల్లికి బయల్దేరిన కేటీఆర్, హరీశ్‌రావు అరెస్ట్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి జవహర్‌నగర్, బోయిన్‌పల్లి పీఎస్‌లకు తరలించారు.



హైదరాబాద్ తెలంగాణ వాణి)
ఎర్రవల్లి: సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో తీవ్ర ద్రిక్తత నెలకొంది. కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద డప్పుల మోతకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వచ్చి డప్పులు మోగిస్తూ నిరసన తెలిపేందుకు ప్రయత్నించారు. నర్సారెడ్డి ఆధ్వర్యంలో వరద ˇరాజ పూర్‌మీదుగా కేసీఆర్ ఫామ్‌హౌస్ సమీపంలోకి కాంగ్రెస్ కార్యకర్తలు దూసుకెళ్లారు. ఎక్కిడికక్కడ కాంగ్రెస్ శ్రేణులను బారికేడ్లు, రోప్ పార్టీతో పోలీసులు నిలువరించారు. దీంతో పోలీసులు, ఆందోళన కారులకు మధ్య తోపులాట జరిగింది. కొందరు కార్యకర్తలు బారికేడ్లను తోసుకుని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు అర కిలోమీటరు దగ్గర్లోకి వెళ్లి డప్పుల మోతతో నిరసన తెలిపారు. పోలీసులు స్పందించి వెంటనే నిరసనకారులను వెనక్కి తీసుకొచ్చారు. ఆందోళనకారులను అదుపు చేసే క్రమంలో పలువురు పోలీసులకు స్వల్ప గాయాలయ్యాయి. ఒక దశలో డీసీసీ అధ్యక్షురాలు ఆంక్షారెడ్డి బారికేడ్లు తోసుకుని ఫాంహౌస్ వైపునకు పరుగులు తీశారు. మరో వైపు మర్కుక్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు మోహరించాయి. ఫాం హౌస్ సమీపంలో రైతు దీక్ష పేరుతో బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు.

## బోయిన్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత



కంటోన్మెంట్: బోయిన్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎర్రవల్లికి వెళ్తుండగా.. హకీంపేట వద్ద పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకుని పీఎస్‌కు తరలించారు. ఈ విషయం తెలుసుకుని బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నాయి. అదే సమయంలో కాంగ్రెస్ శ్రేణులు కూడా అక్కడికి రావడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పీఎస్ ముందే బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తలు పరస్పరం దాడికి పాల్పడ్డారు. రాళ్లు, కుర్చీలు విసురుకున్నారు. పోలీసులు రంగంలోకి దిగి ఇరువర్గాలను చెదరగొట్టారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు ఎన్‌హెచ్-44పై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

## ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై సస్పెన్షన్ వేటు

- శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో చర్యలు
- ఇద్దరినీ సస్పెండ్ చేయాలని శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం
- మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన చైర్మన్..
- సెషన్ మొత్తానికి ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేసినట్లు ప్రకటన
- మంత్రి దామోదర రాజనర్సింహ ఈ మేరకు సభలో తీర్మానం
- "స్పీకర్‌పై తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోంది.
- సభామర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతోంది.



హైదరాబాద్: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిపై మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సస్పెన్షన్ వేటు వేశారు. ఇద్దరినీ సస్పెండ్ చేయాలని శాసనమండలిలో మంత్రి శ్రీధర్‌బాబు తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మూజువాణి పద్ధతిలో ఓటింగ్ నిర్వహించిన ఛైర్మన్.. సెషన్ మొత్తానికి ఇద్దరు ఎమ్మెల్సీలను సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. అనంతరం మండలి వాయిదా పడింది.అంతకుముందు శాసనసభ కూడా తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలపై చర్యలు తీసుకోవాలని తీర్మానించింది. మంత్రి దామోదర రాజనర్సింహ ఈ మేరకు సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. "స్పీకర్‌పై తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డి దూషణలను సభ తీవ్రంగా ఖండిస్తోంది. సభామర్యాదలకు విరుద్ధమైన వ్యాఖ్యలపై నిరసన తెలుపుతోంది. మహిళల ఎదుట అసభ్యకరంగా ప్రవర్తించడాన్ని ఖండిస్తోంది. బీఆర్ఎస్ సభ్యుల అనుచిత ప్రవర్తలను ఆ పార్టీ అధినేత కేసీఆర్ బాధ్యత తీసుకోవాలి. శాసనసభాపతికి కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి. నిబంధనలకు అనుగుణంగా మండలి ఛైర్మన్ చర్యలు తీసుకోవాలి" అని శాసనసభ తీర్మానించింది.

## ఐఏఎస్ నవీన్ మిట్టల్ పీఎస్ రాజు మృతి

- తెలంగాణ శాసనసభ ఆవరణలో తీవ్ర విషాదం
- అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో మంగళవారం విధులకు హాజరైన రాజు,
- ఆవరణలో ఉన్న సమయంలో ఒక్కసారిగా తీవ్ర అస్వస్థత
- ఆ సమయంలో అక్కడే ఉన్న మంత్రి వాకిటి శ్రీహరి తక్షణమే స్పందించి, ఆయనకు ప్రాథమిక చికిత్సగా సీపీఆర్
- అనంతరం రాజును మెరుగైన వైద్య చికిత్స కోసం వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.
- అయితే, ఆస్పత్రికి చేరుకునేలోపే ఆయన మృతి చెందినట్లు పరీక్షించిన వైద్యులు నిర్ధారించారు.



# కేసీఆర్ హత్యకు కుట్ర

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- ఫాంహౌస్ కు వెళ్తున్న తమను అరెస్ట్ చేసి బోయిన్ పల్లి పీఎస్ కు తరలింపు
- ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు సాగించిన అరాచకం
- కాంగ్రెస్ గూండాలను కేసీఆర్ నివాస ప్రాంగణం వరకు వెళ్లేందుకు అనుమతించిన పోలీసులు,
- తమ సొంత ఇంటికి తాము వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారో రాష్ట్ర డీజీపీ సమాధానం చెప్పాలి
- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన
- ప్రతిపక్షాలను వేధించడంలోనే సీఎం రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం
- ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయాలు
- ప్రజాస్వామ్యం ఎన్ని రకాలుగా పరిహాసమవుతుందో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు
- కేసీఆర్‌ను, బీఆర్ఎస్ నేతలను దూషించడానికే సభను వాడుకుంటున్నారు

హైదరాబాద్:(తెలంగాణ వాణి)



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్ గూండాలు కుట్రపూరితంగా హత్యాయత్నం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఫాంహౌస్ కు వెళ్తున్న తమను అరెస్ట్ చేసి బోయిన్ పల్లి పీఎస్ కు తరలించగా.. ఆయన మీడియాతో మాట్లాడారు. ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి పేరుతో కాంగ్రెస్ శ్రేణులు సాగించిన అరాచకాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. కాంగ్రెస్ గూండాలను కేసీఆర్ నివాస ప్రాంగణం వరకు వెళ్లేందుకు అనుమతించిన పోలీసులు, తమ సొంత ఇంటికి తాము వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారో రాష్ట్ర డీజీపీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పోలీసులు కాంగ్రెస్ అరాచకాలను పట్టించుకోకుండా, కేవలం బీఆర్ఎస్ నాయకులనే లక్ష్యంగా చేసుకుని పనిచేస్తున్నారని మండిపడ్డారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ, ప్రతిపక్షాలను వేధించడంలోనే సీఎం రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందని దుయ్యబట్టారు. "డైవర్షన్, డిస్ట్రక్షన్, డిస్ట్రాక్షన్" తప్ప రేవంత్ రెడ్డికి మరొక విద్య తెలియదని.. ఈ ప్రభుత్వం బుద్ధిహీన, సర్వభ్రష్ట ప్రభుత్వమని దుయ్యబట్టారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేంతవరకు బీఆర్ఎస్ వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు ప్రజాస్వామ్యం ఎన్ని రకాలుగా పరిహాసమవుతుందో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్ నేతలను దూషించడానికే సభను వాడుకుం టున్నారని.. దీనికోసం ప్రత్యేకంగా ఒక రోజు కేటాయించుకుని, మిగిలిన వారం రోజులైనా ప్రజా సమస్యలపై మాట్లాడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దళితులపై నిజంగానే ప్రేమ ఉంటే వెంటనే దళిత, గిరిజన డిక్లరేషన్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## యవసాయ కళాశాలలో విద్యార్థులు, డీలర్ల విజ్ఞాన యాత్ర

**ఆధునిక సాగు పద్ధతులు, ఆయిల్‌పామ్‌పై అవగాహన**



**అశ్వారావుపేట, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో మంగళవారం విద్యార్థులు, ఎరువులు--పురుగుమందుల డీలర్లు విజ్ఞాన యాత్ర నిర్వహించారు. వీకేడీవీఎస్ డిగ్రీ కళాశాలకు చెందిన 80 మంది బోటనీ విద్యార్థులు, మహబూబాబాద్ జిల్లాకు చెందిన 40 మంది డీలర్లు కళాశాల పరిశోధనా క్షేత్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఉద్యాన పంటల సాగు, ఆధునిక సాంకేతిక పద్ధతులు, ఆయిల్‌పామ్ సాగు, డ్రిప్ నీటిపారుదల, అంతర పంటల నిర్వహణపై అధ్యాపకులు అవగాహన కల్పించారు. పుస్తకాల్లోని అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించే అవకాశం కల్పించడంతో పర్యటన విద్యార్థులు, డీలర్లకు ఉపయోగకరంగా నిలిచిందని కళాశాల వర్గాలు తెలిపాయి.

## కొత్తగూడెం నియోజకవర్గంలోనే విమానాశ్రయం ఏర్పాటు చేయాలి



**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి విమానాశ్రయం కీలకమని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని) అన్నారు. నియోజకవర్గంలోనే విమానాశ్రయం ఏర్పాటు చేయాలని కోరుతూ ఏవియేషన్ కమిషనర్ భరత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. విమానాశ్రయం ఏర్పాటుతో కొత్తగూడెం--భద్రాద్రి ప్రాంతంలో పరిశ్రమలు, వాణిజ్యం, పర్యాటకం, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు ప్రభుత్వం చొరవ తీసుకుని నియోజకవర్గంలోనే విమానాశ్రయం మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రావి రాంబాబు,సింగర హరిహరన్ యాదవ్,మల్లెంపాటి భవిత, అంతోటి పాల్,మల్లెంపాటి కిరణ్ కుమార్ చౌదరి, ఎస్ మధుసూదన రావు తదితరులు వినతిపత్రం అందచేశారు.

## తిరస్కరించిన ఓట్లను పునరుద్ధరించుకోవాలి



**పాల్వంచ, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లో తిరస్కరించిన ఓట్లను పునరుద్ధరించుకునేందుకు అర్హులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షుడు కొత్వాల శ్రీనివాసరావు సూచించారు. పాత పాల్వంచలోని 78, 79, 80, 81 పోలింగ్ బూత్‌ల పరిధిలో బీఎల్ఓలు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటు హక్కు ఎంతో విలువైనదని, జాబితాలో అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే సరిదిద్దుకునేందుకు ఎన్నికల సంఘం అక్టోబర్ 7 వరకు అవకాశం కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొత్వాల విమలాదేవి, గుర్రం వెంకటేశ్వర్లు (జీవీఆర్) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ కె.పురుషోత్తం, పట్టణ అర్.ఐ. సూపర్వైజర్ ఎస్. రవికుమార్, బి.ఎల్.ఓలు బి.చందర్కర్, రచ్చా వరుణ్, వాసుమల్ల నాగమణి, పద్మ, బి.ఎల్.ఏలు,ఎస్.ఖాజామియా, మసనం శరత్, నిమ్మల నాగమణి, ముత్యాల పుష్ప, కాంగ్రెస్ నాయకులు కొండం వెంకన్నగౌడ్, గ్రామస్తులు సయ్యద్ యాకూబ్, రహ్మన్, కరీం, బూసి శ్రీను, కటారు చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏరియాల్లో సెక్యూరిటీ అప్రమత్తంగా ఉండాలి



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
సింగరేణి ఏరియాల్లో సెక్యూరిటీ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జీఎం (పర్సనల్, వెల్ఫేర్, సీఎస్ఆర్, సెక్యూరిటీ) అజయ్‌కుమార్ సూచించారు. కార్పొరేట్ కార్యాలయంలో ఏరియా సెక్యూరిటీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. దొంగతనాల నివారణ, సింగరేణి స్థలాలు, క్వార్టర్ల అక్రమ ఆక్రమణలపై వివరాలు సేకరించి అందించాలని ఆదేశించారు. సెక్యూరిటీ సిబ్బంది కొరత, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది వేతనాల రికార్డులు, ఎంటీఎఫ్, ఏసీటీఎస్, ఇంటెలిజెన్స్ విభాగాల పనితీరును సమీక్షించారు. ఏరియాల్లో సీసీ కెమెరాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.

## దళితుల ఆత్మగౌరవంతో చెలగాటమా? చూస్తూ ఊరుకోం

దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా ఎదురిస్తామని, వారి హక్కుల పరిరక్షణ కోసం ఎంత దూరమైనా పోరాడతామని ప్రభుత్వ విప్‌లు బీర్ల అయిలయ్య, వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ పార్టీ వైఖరిని, మాజీ సీఎం కేసీఆర్ తీరును నిరసిస్తూ దళిత సంఘాలు, కాంగ్రెస్ నాయకులు తుర్కపల్లి మండల కేంద్రంలో చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ దళితుల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ వస్తోందన్నారు. అయితే కేసీఆర్ పాలనలో, బీఆర్ఎస్ నేతల వైఖరిలో దళితులను అణగదొక్కే ధోరణి కనిపించిందని విమర్శించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 కారణంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, రాష్ట్ర సాధనలో దళితుల పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసినప్పటికీ.. ఆచరణలో మాత్రం దళితులను 125 అడుగుల లోతుకు తొక్కే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఒక దళిత బిడ్డను, వారి తల్లిని ఉద్దేశించి బీఆర్ఎస్ నేతలు నిన్న మాట్లాడిన తీరు అత్యంత బాధాకరమని మండిపడ్డారు. ఆ వ్యాఖ్యలు యావత్ దళిత జాతి మనోభావాలను గాయపరిచాయని అన్నారు. ఫామ్‌హౌస్‌కే పరిమితమైనా కేసీఆర్, ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఆగడాలు తగ్గలేదని విమర్శించారు.

# పదేళ్లు గడిచినా మారని కార్యాలయ బోర్డు

- **పశుసంవర్ధక శాఖల అధికారుల నిర్లక్ష్యం**
- **ఆర్టీఐ చట్ట నిబంధనల అమలుపైనా నిర్లక్ష్యమే**
- **ఆగ్రహం వ్యక్తం చేసిన పొన్నెకంటి సంజీవరాజు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏర్పడి దాదాపు పదేళ్లు గడుస్తున్నా.. జిల్లా పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో మాత్రం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆనవాళ్లు తొలగకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోందని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఆరోపించారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని విద్యానగర్ కాలనీలో ఉన్న పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకుల కార్యాలయం వద్ద ఇప్పటికీ గత ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన బోర్డు దర్శనమిస్తోందని ఆయన పేర్కొన్నారు. జిల్లాల పునర్విభజన జరిగి ఇంతకాలం గడిచినా కార్యాలయ బోర్డుపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరును సూచించకపోవడం అధికారుల పనితీరును ప్రశ్నించేలా ఉందన్నారు. సహాయ సంచాలకుల కార్యాలయం మొదటి అంతస్తులో కొనసాగుతుండగా, కింది భాగంలో పశువుల ఆసుపత్రి నిర్వహిస్తున్నారని సంజీవరాజు తెలిపారు. అయితే ఆసుపత్రికి కనీసం బోర్డు కూడా లేకపోవడం, ప్రజలకు అవసరమైన సమాచారాన్ని అందించే విధంగా వివరాలు ప్రదర్శించకపోవడం పట్ల ఆయన ఆక్షేపించారు. అదేవిధంగా సమాచార హక్కు చట్టం--2005కు సంబంధించి అప్పిలేట్ అధికారి, సహాయ అప్పిలేట్ అధికారి పేర్లు, నోటీస్ బోర్డు, కార్యాలయ సిబ్బంది వివరాలు వంటి కీలక సమాచారాన్ని కూడా ప్రజలకు అందుబాటులో ఉంచలేదని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందాల్సిన సమాచారాన్ని స్పష్టంగా ప్రదర్శించాల్సిన అవసరం ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి పశుసంవర్ధక శాఖ కార్యాలయానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరుతో నూతన బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు, పశువుల ఆసుపత్రికి ప్రత్యేక బోర్డు, ఆర్టీఐ చట్టానికి సంబంధించిన అధికారుల వివరాలు, నోటీస్ బోర్డు, సిబ్బంది వివరాలను ప్రజలకు కనిపించేలా ఏర్పాటు చేయాలని పొన్నెకంటి సంజీవరాజు కోరారు. అధికారుల నిర్లక్ష్యానికి ముగింపు పలికి ప్రజలకు పారదర్శకమైన పాలన అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండించాలి

**టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి)**
: అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు డిమాండ్ చేశారు. టీపీసీసీ పిలుపు మేరకు సుజాతనగర్ సెంటర్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్రా అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. స్పీకర్ పదవి రాజ్యాంగబద్ధమైనదని, ఆ పదవి ఔన్నత్యాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదన్నారు. రాజకీయ విమర్శలకు పరిమితులు ఉండాలని సూచించారు. అసెంబ్లీలో టీషర్టులు విప్పి బనియన్‌తో రావడం ఏం రాజకీయ సంస్కారమని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, జిల్లా జనరల్ సెక్రటరీ పైడా రాజేంద్రప్రసాద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంబాబు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు కిన్నెర వెంకన్న, సర్పంచ్



లు వజ్జా రామారావు, గుగులోతు జానికిరామ్, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ లు భద్రూ నాయక్, రాందాస్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ అమ్రూ నాయక్, కోటేష్ నాయక్, శ్రీనివాస రావు, నరసింహారావు, ఎట్టి భాస్కర్, భుక్య మోహన్, గాజుల సీతారామయ్య, మండే శ్రీను, లింగం లక్ష్మయ్యతదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ నేతల ధ్వజం




**కొత్తగూడెం, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి)**
కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఎన్నికల హామీలను అమలు చేయకుండా తెలంగాణను వెనక్కి నెట్టిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆరోపించారు. కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. హామీల అమలుపై బీఆర్ఎస్ వారం రోజులుగా ప్రజా ఉద్యమాలు చేపట్టిందన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం, ఆయన చావును కోరేలా మాట్లాడటం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని పేర్కొన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం నడిపారని, ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద చోటుచేసుకున్న పరిణామాలు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అరెస్టులు, మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన వ్యవహారంపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ తాతా మధుపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, మహిళా ఎమ్మెల్యేల పట్ల జరిగిన ఘటనపై ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం గౌరవించాలని, రాజకీయ కక్షసాధింపు చర్యలకు స్వస్తి పలకాలని రాకేష్‌రెడ్డి అన్నారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు.



# స్పీకర్ ఛాంబర్‌లో అత్యవసర భేటీ: గడ్డం ప్రసాద్‌కు సీఎం కీలక హామీ

తెలంగాణ శాసనసభ స్పీకర్ ఛాంబర్‌లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంగళవారం ఉదయం కలిశారు. అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో సోమవారం చోటుచేసుకున్న ఘటనల నేపథ్యంలో సీఎం, డిప్యూటీ సీఎంలు ఆయనను కలిసి పరామర్శించారు. అసెంబ్లీ ఎదుట జరిగిన పరిణామాలపై లోతుగా చర్చించిన ముఖ్యమంత్రి, నిన్నటి ఘటనల పట్ల తీవ్ర విచారాన్ని, ఆవేదనను వ్యక్తం చేశారు. స్పీకర్‌ని ఓదార్చిన సీఎం, ప్రభుత్వ పరంగా సంపూర్ణ అండగా ఉంటామని, బాధ్యులపై చట్టపరంగా తగిన చర్యలు పరంగా సంపూర్ణ హామీ ఇచ్చారు.



**స్పీకర్‌కు సీఎం కీలక హామీ..**

కాగా, సోమవారం అసెంబ్లీ తొలిరోజే ఆవరణలో బీఆర్ఎస్ నాయకులు చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారితీశాయి. నల్ల టీ-షర్టులతో నిరసనకు దిగిన బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, కేటీఆర్ తదితరులు సెక్యూరిటీ సిబ్బంది, అధికారులతో తీవ్ర తోపులాటకు దిగారని, ఈ క్రమంలో కొందరు నాయకులు దుస్తులు తొలగించి అనుచితంగా ప్రవర్తించారని ఆరోపణలు వ్యక్తమయ్యాయి. అంతేకాకుండా, రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ నేతలు అసభ్యకర పదజాలంతో దూషించారని, ఇది మొత్తం తెలంగాణ సమాజానికే అవమానకరమని అధికారపక్షం ఖండించింది. స్పీకర్‌ని వ్యక్తిగతంగా, ఆయన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో చర్చ జరగడంతో స్పీకర్ కంటతడి పెట్టుకున్న దృశ్యాలు మీడియాలో ప్రముఖంగా ప్రసారమయ్యాయి. ఈ దృశ్యాలను చూసి చలించిపోయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సభ ప్రారంభం కావడానికి ముందే స్పీకర్ ఛాంబర్‌కు వెళ్లేందుకు ప్రాధాన్యతనిచ్చి ఆయన వద్దకు నేరుగా వెళ్లి ఓదార్చారు. స్పీకర్ వ్యవస్థ గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఏమాత్రం వెనుకాడదని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు.

## ఉపసర్పంచ్‌ల నిర్బంధం ప్రజాస్వామ్య విరుద్ధం



**మందమర్రి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
ఉపసర్పంచ్‌ల హక్కుల కోసం శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నాయకులను పోలీసులు ముందస్తుగా నిర్బంధించడం ప్రజాస్వామ్య విరుద్ధమని మందమర్రి మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గిర్నాటి జనార్దన్ అన్నారు. మంగళవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన జనార్దన్‌తో పాటు వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లను రామకృష్ణాపూర్, మందమర్రి పోలీసులు పోలీస్‌స్టేషన్లలో నిర్బంధించారు. ఉపసర్పంచ్‌లకు గౌరవ వేతనం, పంచాయతీల్లో జాయింట్ చెక్ పవర్, అభివృద్ధి పనుల శిలాఫలకాలపై పేర్ల నమోదుతో పాటు తగిన అధికారాలు, బాధ్యతలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాయకూడదన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు దుర్గం శ్రీనివాస్, పోరెడ్డి మొండి, రాజన్న, ఎంబడి సతీష్, దుర్గం పోశం పాల్గొన్నారు.

## కౌమార బాలబాలికలకు ఆరోగ్యంపై అవగాహన



**మంచిర్యాల, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
రాష్ట్రీయ కిషోర్ స్వాస్థ కార్యక్రమంలో భాగంగా 10--19 ఏళ్ల బాలబాలికలకు కౌమార ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ కరపత్రాలు, పోస్టర్లను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, పీహెచ్‌సీలు, ఉపకేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రుతుస్రావం, పోషకాహారం, రక్తహీనత, మానసిక ఆరోగ్యం, లైంగిక--పునరుత్పత్తి ఆరోగ్యం, మంచి స్పర్శ--చెడు స్పర్శ, మాదకద్రవ్యాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, అకాల గర్భధారణ, మాతా--శిశు మరణాలపై కూడా చైతన్యం తీసుకురావాలని సూచించారు. “మేము పిల్లలం.. అప్పుడే తల్లులం కాదు” అనే నినాదంతో బాల్యవివాహాల నివారణకు విస్తృత ప్రచారం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్ నాయక్, డాక్టర్ అనిల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సీహెచ్‌ఓలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌పై కలెక్టర్‌కు వినతిపత్రం



**మంచిర్యాల, సెప్టెంబర్ 08 (తెలంగాణ వాణి):**
టీజీఈజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 10న నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి అనుమతి కోరుతూ జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌కు టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి, ప్రధాన కార్యదర్శి వనజారెడ్డి వినతిపత్రం అందజేశారు.జిల్లా నుంచి 10 వేల మందికి తగ్గకుండా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, విశ్రాంత ఉద్యోగులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ పి.చంద్రయ్యను కలిసి కార్యక్రమ వివరాలను వివరించారు. కార్యక్రమంలో టీజీఈజేఏసీ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు పకడ్బందీ ప్రణాళిక



**మంచిర్యాల, సెప్టెంబర్ 08 (తెలంగాణ వాణి):**
వానాకాలం 2026-27 సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు అధికారులను ఆదేశించారు. నస్పూర్ సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు.ధాన్యం నిల్వకు అవసరమైన గోదాములను ముందుగానే గుర్తించి సిద్ధం చేయాలని, కొనుగోలు కేంద్రాలను నీరు నిల్వ ఉండని ఎత్తైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. కొనుగోలు విధానం, నాణ్యత ప్రమాణాలపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోళ్లకు అవసరమైన మౌలిక వసతులు సమకూర్చడంతో పాటు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు

### రోజుకు 3 లక్షల మంది భక్తులకు సౌకర్యాలు కల్పించాలి: కలెక్టర్ భవేశ్ మిశ్రా



**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని బాసరతో పాటు జిల్లాలోని అన్ని పుష్కర ఘాట్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. రోజుకు 2.5--3 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున శాఖల వారీగా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పుష్కరాల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, రవాణా, విద్యుత్, వైద్య సేవలు, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని సూచించారు. బాసర మాస్టర్‌ప్లాన్‌లో రూ.354 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో కీలకమైన వాటిని ఎనిమిది నెలల్లో పూర్తి చేయాలని, నూతన ఆలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. బాసరలోని అక్రమ నిర్మాణాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ భక్తుల భద్రతకు పటిష్ట బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, 24 గంటల నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, భైంసా సబ్‌కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తాతా మధు రాజీనామా చేయాలి: బొబ్బిలి రామకృష్ణ

### కేసీఆర్ క్షమాపణ చెప్పాలి




**నిజామాబాద్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ అన్నారు. తాతా మధు వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. వ్యాఖ్యల వెనుక కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుల ప్రోత్సాహం ఉందని ఆరోపించారు. తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి అనర్హుడిగా ప్రకటించాలని, కేసీఆర్‌పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశ మహేష్, ఈఆర్ ఓ కోఆర్డినేటర్ అబ్దుల్ వహీద్, టౌన్ డీసీసీ ఉపాధ్యక్షుడు సలీం, కార్పొరేటర్ ప్రవీణ్ గౌడ్, గంగాధర్, కోఆప్షన్ సభ్యుడు బొబ్బిలి మురళీ తదితరులు పాల్గొన్నారు.

## కసాబ్‌గల్లీ పాఠశాలలో నేత్రదానంపై అవగాహన



**నిజామాబాద్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: కసాబ్‌గల్లీ ప్రభుత్వ పాఠశాలలో జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆప్తాల్మిక్ అధికారి ఏ. లక్ష్మీ నరసయ్య విద్యార్థులకు నేత్రదానం, కార్నియా ప్రాధాన్యంపై అవగాహన ల్పించారు.ఒక వ్యక్తి కార్నియా దానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు కల్పించే అవకాశం ఉందని తెలిపారు. మరణించిన నాలుగు గంటల్లోపు కార్నియా దానం చేస్తే ఇతరులకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పోషకాహారం తీసుకోవడంతో పాటు మొబైల్ వినియోగాన్ని తగ్గించి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. నేత్రదానంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు దుబ్బ సిబ్బంది గంగా నర్సు, శ్రీధర్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏమైనా వివరాలు కావలసినవారు డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయం నిజామాబాద్ లక్ష్మీనరసయ్య 9440868824 ను సంప్రదించాలన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

### డీజేలకు అనుమతి లేదు.. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు



**నిజామాబాద్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు సూచించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. మండపాల వద్ద డీజే సౌండ్లను నిషేధించినట్లు సీపీ తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మండపాలు ఏర్పాటు చేయాలని, విద్యుత్ ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 8 అడుగులలోపు విగ్రహాలను బాసర గోదావరిలో, అంతకంటే ఎత్తైన విగ్రహాలను ఉమ్మెడ వద్ద నిమజ్జనం చేయాలని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో క్రేన్లు, గజ ఈతగాళ్లు, బారికేడ్లు, అంబులెన్స్‌లు, వైద్య సిబ్బంది, తాగునీరు, విద్యుత్, పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వదంతులను నమ్మకుండా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. సమావేశంలో నగర మేయర్ ఉమారాణి, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, మస్తాన్ అలీ, వివిధ శాఖల అధికారులు, సార్వజనిక్ గణేష్ మండలి ప్రతినిధులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## రుణ లక్ష్యాలను వందశాతం సాధించాలి

### అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు అందించాలి: కలెక్టర్ భవేష్ మిశ్రా




**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి విలేఖరి):**
వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను వందశాతం సాధించేలా బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. అర్హులైన రైతులు, విద్యార్థులు, యువత, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. కలెక్టరేట్‌లో జరిగిన డీసీసీ, డీఎల్ఆర్‌సీ సమావేశంలో 2026--27 వార్షిక రుణ ప్రణాళిక, ప్రభుత్వ పథకాల రుణాల మంజూరుపై సమీక్షించారు. జిల్లాకు రూ.7,952.87 కోట్ల రుణ లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ.2,331.18 కోట్లు (29.31 శాతం) సాధించినట్లు తెలిపారు. విద్యా రుణాల మంజూరును పెంచాలని, బ్యాంకు ఖాతాలు లేని వారికి ఖాతాలు తెరవాలని సూచించారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ పథకాల అమలును వేగవంతం చేయాలని, ఎన్‌పీఏలు, మొండి బకాయిలను తగ్గించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాడి రైతులకు రుణాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని బ్యాంకర్లను కోరారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం బి. రామ్‌గోపాల్, ఆర్‌బీఐ ఏజీఎం, ఎల్‌బీఓ ఎస్. రాములు, పీడీ డీఆర్‌డీఏ విజయలక్ష్మి, ఆర్ఎం నవీన్ పురం, సీఎం క్రెడిట్ ఆర్‌బీఓ ఆదిలాబాద్ పియూష్, వివిధ బ్యాంకుల అధికారులు, నాబార్డ్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




## తపోపూర్తి వేడుకల్లో బోరంచు శ్రీకాంత్‌రెడ్డి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గుడిహత్నూర్ మండలం కొల్హారి గ్రామంలోని సాధన కుటీలో నిర్వహించిన తపోపూర్తి అనుష్ఠాన్ ఏవం సంత్ సమ్మేళన్ సమారోహ్ వేడుకల్లో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. గణేశ్ మహారాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు సంత్‌లు, సాధువులు పాల్గొన్నారు. యజ్ఞహోమం, సాధువుల ఆగమనం, ప్రత్యేక పూజలు, ఆశీర్వచన కార్యక్రమాల్లో శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం మహాప్రసాద వితరణలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుంచి భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



విమానాశ్రయం నిర్మాణ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న భూసేకరణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో విమానాశ్రయ నిర్మాణంపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. భూములు కోల్పోతున్న బాధితులకు సంబంధించిన ప్రిలిమినరీ నోటిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని, రైతులు, గ్రామస్థులతో చర్చించి భూసేకరణ ధరలను ఖరారు చేసి తదుపరి చర్యలు చేపట్టాలని సూచి ంచారు. పెండింగ్ దస్తావేజులను పరిష్కరించి, అవసరమైన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. రెవెన్యూ, సర్వే తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి నిర్ణీత గడువులో లక్ష్యాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్.చిత్రూ, ఎస్.రాజేశ్వర్, డిప్యూటీ కలెక్టర్ వంశీకృష్ణ, ఆర్డీవో జగదీశ్వర్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు చేరువగా ‘పోలీసులు మీకోసం’



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పోలీసు--ప్రజల సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా తలమడుగు మండలం ఉమ్రి గ్రామంలో ‘పోలీసులు మీకోసం’ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాపూర్, తలమడుగు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 26 సీసీటీవీ కెమెరాలను గ్రామస్థులతో కలిసి ఎస్పీ ప్రారంభించారు. గ్రామ భద్రతలో సీసీటీవీల ప్రాధాన్యాన్ని వివరించారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. అనంతరం 15 మంది వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎల్.జీవన్‌రెడ్డి, సీఐ రహీం పాషా, ఎస్ఐ డి.రాధిక, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులతో సమన్వయ సమావేశం



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు ఎల్లారెడ్డి సర్కిల్ పరిధిలోని గణేష్ మండపాల నిర్వాహకులతో అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో, ఎస్‌డీపీవో, సీఐలు భద్రతా చర్యలు, ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. శాంతియుతంగా ఉత్సవాలు నిర్వహిస్తూ పోలీస్, ఇతర శాఖల అధికారులకు నిర్వాహకులు సహకరించాలని కోరారు.

## వారెంట్ అమల్లో ఉండగా విదేశాలకు ఎలా వెళ్తారు?:

కోర్టు ఉత్తర్వులు అమలు చేయకపోవడంతో పాటు విచారణకు సరిగా హాజరుకాని సీనియర్ ఐఏఎస్ అధికారుల తీరుపై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ధిక్కరణ కేసులో బెయిలబుల్ వారెంట్ అమల్లో ఉన్నప్పుడు అధికారులు విదేశీ పర్యటనలకు ఎలా వెళ్తారని, ఒకవేళ ఎయిర్ పోర్టులోనే వారిని అరెస్ట్ చేసి ఉంటే పరిస్థితి ఏంటని తీవ్ర స్థాయిలో ప్రశ్నించింది. వివరాల్లోకి వెళితే.. భూసేకరణ ప్రక్రియలో కోర్టు నిర్ణయించిన పరిహారంలో 50 శాతం మొత్తాన్ని డిపాజిట్ చేయాలని ఆదేశించింది.

## రుణ లక్ష్యాలను వందశాతం సాధించాలి

### అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలు అందించాలి: కలెక్టర్ భవేష్ మిశ్రా




**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి విలేఖరి):**
వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను వందశాతం సాధించేలా బ్యాంకర్లు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశించారు. అర్హులైన రైతులు, విద్యార్థులు, యువత, మహిళా సంఘాలు, చిన్న వ్యాపారులకు సకాలంలో రుణాలు అందించాలని సూచించారు. కలెక్టరేట్‌లో జరిగిన డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశంలో 2026--27 వార్షిక రుణ ప్రణాళిక, ప్రభుత్వ పథకాల రుణాల మంజూరుపై సమీక్షించారు. జిల్లాకు రూ.7,952.87 కోట్ల రుణ లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ.2,331.18 కోట్లు (29.31 శాతం) సాధించినట్లు తెలిపారు. విద్యా రుణాల మంజూరును పెంచాలని, బ్యాంకు ఖాతాలు లేని వారికి ఖాతాలు తెరవాలని సూచించారు. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, పీఎం విశ్వకర్మ, పీఎం స్వనిధి, ఎస్‌హెచ్‌జీ బ్యాంక్ లింకేజీ పథకాల అమలును వేగవంతం చేయాలని, ఎన్‌పీఏలు, మొండి బకాయిలను తగ్గించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాడి రైతులకు రుణాలు అందించే ప్రక్రియను వేగవంతం చేయాలని బ్యాంకర్లను కోరారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం బి. రామ్‌గోపాల్, ఆర్‌బీఐ ఏజీఎం, ఎల్‌బీఓ ఎస్. రాములు, పీడీ డీఆర్‌డీఏ విజయలక్ష్మి, ఆర్‌ఎం నవీన్ పురం, సీఎం క్రెడిట్ ఆర్‌బీఓ ఆదిలాబాద్ పియూష్, వివిధ బ్యాంకుల అధికారులు, నాబార్డ్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దాలి

### ఉపాధ్యాయులదే కీలక బాధ్యత : కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంతో పాటు ఆదర్శ పౌరులుగా మలచడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఎస్టీయూ భవన్‌లో నిర్వహించిన గురుపూజోత్సవంలో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్య, జీవన నైపుణ్యాలు, ప్రాక్టికల్ లెర్నింగ్, కెరీర్ మార్గదర్శనం అందించాలని సూచించారు. డిజిటల్ విద్య, ఏఐ టూల్స్ వినియోగంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, డ్రగ్స్ నివారణ, మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు. ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, సత్ప్రవర్తన, విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు ముందుండాలని కోరారు. అనంతరం ఉత్తమ సేవలందించిన ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను కలెక్టర్, ఎస్పీ సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా, జిల్లా విద్యాశాఖ అధికారిణి మాధవి, ట్రాస్మా ప్రతినిధులు పవన్‌రావు, ఆదినాథ్, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో గద్వాల కృష్ణ మాదిగకు కీలక బాధ్యత



**వనపర్తి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఈఎఫ్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్‌గా గద్వాల కృష్ణ మాదిగ, ఎంఈఎఫ్ రాష్ట్ర ఆర్గనైజర్ జనరల్ సెక్రటరీగా బోరెల్లి వెంకటయ్య మాదిగ నియమితులయ్యారు. ఈ నియామకాలపై వనపర్తి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. మాదిగ సమాజ హక్కులు, ఆత్మగౌరవం, ఎస్సీ వర్గీకరణ, బహుజన సంక్షేమం కోసం సాగుతున్న ఉద్యమానికి ఈ బాధ్యతలు మరింత బలాన్నిస్తాయని నాయకులు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఉద్యమాన్ని విస్తరించి అణగారిన వర్గాల గొంతుకను బలంగా వినిపించాలని ఆకాంక్షించారు. జిల్లా ఇన్‌చార్జి కొమ్మువారి మస్తాన్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్ము చెన్నకేశవులు మాదిగ తదితరులు గద్వాల కృష్ణ మాదిగ, బోరెల్లి వెంకటయ్య మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్‌లో సీటు సాధించిన యువరాజ్‌కు సన్మానం



**వనపర్తి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పెద్దమందడి మండలం మోజర్ల గ్రామానికి చెందిన గట్టు రమేష్ కుమారుడు యువరాజ్ నీట్‌లో 397 మార్కులు సాధించి సంగారెడ్డిలోని ఎంఎన్ఆర్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందాడు. ఈ సందర్భంగా మోజర్ల అంబేద్కర్ యువకులు, కాలనీవాసులు యువరాజ్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. యువరాజ్ తల్లిదండ్రులు కష్టపడి చదివించారని, క్రమశిక్షణ, పట్టుదలతో లక్ష్యాన్ని సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచాడని కాలనీ పెద్దలు పేర్కొన్నారు. యువత అతడిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ తిరోగమనం

### 6 గ్యారంటీలు, 420 హామీల అమలుపై బీఆర్ఎస్ పోరుబాట : దాస్యం వినయ్ భాస్కర్




**హనుమకొండ, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో)**
కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్ ఆరోపించారు. కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం హనుమకొండ అంబేద్కర్ జంక్షన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి, అనంతరం రాస్తా రోకో నిర్వహించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో అనేకం అమలు కాలేదని, ఫీజు రీయింబర్స్



మెంట్, ఉద్యోగాలు, ఉపాధి, పింఛన్ల విషయంలో ప్రభుత్వం విఫలమైందని వినయ్ భాస్కర్ విమర్శించారు. శాంతియుత నిరసనలు చేపడుతున్న వారిపై అరెస్టులు, నిర్బంధాలకు పాల్పడటం సరికాదన్నారు. అసెంబ్లీలో మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసుల వ్యవహారశైలిని ఆయన ఖండించారు. అలాగే కడియం శ్రీహరి కేసీఆర్‌పై చేసిన విమర్శలను తప్పుబట్టారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ కుడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడిలో కందుల సంధ్యారాణి అరెస్ట్

**అక్రమ అరెస్టులతో ప్రజా పోరాటాన్ని అణచలేరు**



**పెద్దపల్లి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు పిలుపు మేరకు చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణిని పోలీసులు అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద అరెస్ట్ చేశారు. అనంతరం మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతును అరెస్టులు, నిర్బంధాలతో అణచలేరన్నారు. శాంతియుతంగా పోరాడుతున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలి

### జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



**రాయికోడ్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎస్ఐఆర్ ప్రక్రియలో అధికారులు, సిబ్బందికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి. అంజయ్య కోరారు. రాయికోడ్ మండలం నాగ్వార్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఎస్ఐఆర్ ఫారాల కార్యక్రమంలో ఆయన పాల్గొని వివరాలను పరిశీలించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేసేందుకు అవసరమైన పత్రాలను సమర్పించాలని సూచించారు. సందేహాలుంటే సంబంధిత సిబ్బందిని సంప్రదించి నివృత్తి చేసుకోవాలని, ప్రజలు బాధ్యతగా వ్యవహరించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుదాస్, ఎంపీడీవో మాసూద్ షరీఫ్, గ్రామస్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హామీలు ఎక్కడ.. అమలు ఎప్పుడు?

### ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలి : హరిప్రసాద్



**కరీంనగర్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ.. హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్థిక సాయం, రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులకు ఇచ్చిన హామీలు, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు విద్యా భరోసా అమలు చేయాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల సంక్షేమ హామీలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలతో పాటు ఉద్యమకారులు, గల్ఫ్ కార్మికులు, ఆటో డ్రైవర్లు, జర్నలిస్టులు, న్యాయవాదులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. హామీలు అమలు చేయకపోతే ప్రజలను కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హరిప్రసాద్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి లింగంపల్లి నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, కరీంనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జి అంకం శివరాణి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, ఆదివాసీ విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు, మహిళా విభాగం నాయకులు పాల్గొన్నారు.



## కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు జి.వి.ఆర్ హౌస్ అరెస్ట్

**మానకొండూర్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావును సోమవారం తెల్లవారుజామున మానకొండూర్‌లోని ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. జిల్లాలో పలువురు బీఆర్ఎస్ జిల్లా, మండల స్థాయి నాయకులను సైతం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారు. తన హౌస్ అరెస్ట్‌ను, బీఆర్ఎస్ నాయకుల ముందస్తు నిర్బంధాలను జి.వి. రామకృష్ణ రావు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరికాదని పేర్కొంటూ, నిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## స్పీకర్ పదవిని అవమానిస్తే ఊరుకోం

### బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కాంగ్రెస్ నిరసన



**బుగ్గారం, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ బుగ్గారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన చేపట్టారు. బస్టాండ్ చౌరస్తా వద్ద పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్ నేతృత్వంలో ఆందోళన నిర్వహించి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నర్సాగౌడ్ మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. స్పీకర్‌ను అవమానించే వ్యాఖ్యలకు బీఆర్ఎస్ నేతలు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బుగ్గారం మండలం సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బీర్పూర్ తిరుపతి ఆధ్వర్యంలో సర్పంచులు అందరు హాజరై కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ షాక్‌తో డ్రైవర్ మృతి

ఘట్కేసర్ : ట్రాలీ పై వినాయక విగ్రహం తరలిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగలడంతో విద్యుదాఘాతానికి డ్రైవర్ మృతి చెందిన ఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళితే... అల్వాల్‌లోని శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ సభ్యులు వినాయక విగ్రహం కోసం ఘట్కేసర్ సర్కిల్ పరిధిలో ఘన్‌పూర్‌లోని వినాయక విగ్రహాలు తయారు చేసే షెడ్డుకు అశోక్ లేలాండ్ వాహనంలో సోమవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో వచ్చారు.

## భైంసాలో హిందూ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం



**నిర్మల్ - భైంసా: సెప్టెంబర్ 08 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భైంసా పట్టణంలోని పద్మావతి కాలనీలో హిందూ ఉత్సవ సమితి నూతన కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు, ఉత్సవ సమితి అధ్యక్షుడు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఏనుపోతుల మల్లేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోస్లే మోహన్‌రావు పటేల్, కౌన్సిలర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఎమ్మెల్యే మదన మోహన్‌రావు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కురుమ సాయిబాబా నేతృత్వంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కార్యక్రమం నిర్వహించారు. తాతా మధును వెంటనే పదవి నుంచి బర్తరఫ్ చేసి, అసెంబ్లీ సాక్షిగా స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎడ్లబండిపై చెత్త సేకరిస్తూ సర్పంచ్ నిరసన

### నిధులు విడుదల చేయాలని డిమాండ్



**భైంసా, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయకపోవడాన్ని నిరసిస్తూ నిర్మల్ జిల్లా భైంసా మండలం పెండ్‌పెల్లి సర్పంచ్ శ్రీనివాస్ వినూత్న నిరసన చేపట్టారు. ఎడ్లబండిపై గ్రామంలో చెత్త సేకరిస్తూ ప్రభుత్వ తీరును నిరసించారు. పంచాయతీలకు తక్షణమే నిధులు విడుదల చేసి పారిశుద్ధ్య పనులకు ఆటంకం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. నిధుల కొరతతో గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ ఇబ్బందులకు గురవుతోందని తెలిపారు. ఆయన నిరసన స్థానికంగా చర్చనీయాంశమైంది.

## బీఆర్ఎస్ నాయకుల అరెస్టు



**తరిగొప్పుల, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
అరెస్టులను నిరసిస్తూ జనగామకు బయలుదేరిన పలువురు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరి లింగం, మాజీ సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, చింతల జైపాల్, బత్తిని సురేందర్ తదితరులను పోలీసులు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. జనగామలో చేపట్టనున్న నిరసన కార్యక్రమానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకుని అరెస్టు చేశారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును హరించవద్దని, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

### ప్రభుత్వ బడుల్లోనే పిల్లలను చేర్పించాలి: డా. సతీష్ యాదవ్



**వనపర్తి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన జీ. విష్ణు (ఎస్ఏ, వెలుగొండ), ఎస్. శివ (ఎస్ఏ, సవాయిగూడెం)లను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సతీష్‌యాదవ్ మాట్లాడుతూ.. తల్లిదండ్రుల తర్వాత సమాజంలో గురువులకు అత్యున్నత స్థానం ఉందన్నారు. పురస్కారాలు ఉపాధ్యాయుల్లో మరింత బాధ్యతతో పనిచేయాలనే స్ఫూర్తిని నింపుతాయని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో గోపాలకృష్ణ, విజేత రాములు, చంద్రశేఖర్, సుజిత్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజులు కట్టలేదని విద్యార్థులను బయట కూర్చోబెట్టిన వైనం

### సెయింట్ జాన్స్ పాఠశాలపై తల్లిదండ్రుల ఆగ్రహం




**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

కరీంనగర్ జ్యోతినగర్‌లోని సెయింట్ జాన్స్ పాఠశాలలో ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులను తరగతి గది వెలుపల కూర్చోబెట్టినట్లు తల్లిదండ్రులు ఆరోపించారు. తోటి విద్యార్థుల ఎదుట పిల్లలను అవమానించడం సరికాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రిన్సిపాల్‌ను వివరణ కోరగా.. ఫీజులు చెల్లించకపోతే ఇలాగే కూర్చోబెడతామని దురుసుగా సమాధానం ఇచ్చినట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో ఫీజులు చెల్లించలేని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయడం వల్ల వారిలో ఆత్మన్యూనత భావం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఘటనపై విద్యాశాఖ అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## యశ్వంతరావుపేటలో ఎస్ఐఆర్ నోటీసు హియరింగ్

### పరిశీలించిన అధికారులు



**బుగ్గారం, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావుపేటలో మంగళవారం ఎస్ఐఆర్ నోటీసు హియరింగ్ ప్రక్రియ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ, ఎంపీడీవో, నోడల్ అధికారులు గ్రామస్థుల నుంచి సంబంధిత గుర్తింపు పత్రాలు సేకరించి ఎస్ఐఆర్‌లోని లోపాల సవరణకు చర్యలు చేపట్టారు. కార్యక్రమాన్ని జిల్లా డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత పరిశీలించారు. ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. బుగ్గారం మండలంలోని పలు గ్రామాల్లోనూ ఎస్ఐఆర్ ప్రక్రియను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉరిమెట్ల లక్ష్మి బుచ్చయ్య వారితో ఉప సర్పంచ్ కోల శ్రీనివాసు, వార్డ్ మెంబర్స్, అంగన్వాడి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అడిగితే అక్రమ అరెస్టులా?

### మహిళా ఎమ్మెల్యేలను అవమానించిన రేవంత్‌రెడ్డి

### బహిరంగ క్షమాపణ చెప్పాలి: నిరంజన్‌రెడ్డి




**వనపర్తి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. అరెస్టయిన ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీల అమలును ప్రశ్నిస్తూ నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం సరికాదన్నారు. మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై దాడి జరిగిందని ఆరోపిస్తూ ప్రభుత్వం బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నిరంజన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఇంతియాజ్ ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్న రంగు మౌనిక

**మానకొండూర్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**



మండలంలోని గంగిపల్లి గ్రామానికి చెందిన రంగు మౌనిక న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు. మౌనిక 2015లో ఎల్ఎల్‌బీ, 2016లో నల్సార్ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ఎం పూర్తి చేశారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి.బి.రెడ్డి పర్యవేక్షణలో 'హైదరాబాద్ నగరంలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్--ఒక న్యాయపరమైన అధ్యయనం' అంశంపై పరిశోధన చేశారు. డాక్టరేట్ సాధించిన మౌనికను కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, సర్పంచ్ వాల ప్రదీప్‌రావు, మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి, ఎస్ఐ పూసాల శరత్ తదితరులు అభినందించారు.

## యువత ఆలోచనలకు జాతీయ వేదికగా 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్'

### 15--29 ఏళ్ల యువతకు సువర్ణావకాశం: తిరుపతిరెడ్డి

**కరీంనగర్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**




'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్--2027'లో పాల్గొనేందుకు జిల్లాలోని 15--29 ఏళ్ల యువతీ యువకుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన అధికారి గోలి తిరుపతిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సాంకేతికత, ఆవిష్కరణలు, డిజైన్, సామాజిక సమస్యల పరిష్కారం, యువ పారిశ్రామికవేత్తలు, యూత్ పార్లమెంట్ తదితర ఆరు విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. డిజిటల్ క్విజ్, వ్యాసరచన, జిల్లా, రాష్ట్ర స్థాయి ప్రజెంటేషన్ల అనంతరం జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారని తెలిపారు. అర్హులైన యువత "మై భారత్ అధికారిక పోర్టల్" (ఫ్ట్రిజూం://ఎఎఎష్టుుతీష్.న్త్రశీఙ.ఱఅ?బ్ఎబింశీబతీఎవ=ఎష్టుష్న్త్రజ్.ఎశీఎ)లో నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర స్థాయి విజేతలకు 2027 జనవరి 10--12 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగే జాతీయ ముగింపు కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

## పైలట్ ప్రాజెక్టు సర్వేను పరిశీలించిన కలెక్టర్

**రాజపేట, సెప్టెంబర్ 7 (తెలంగాణ వాణి విలేకరి):**



యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బసంతాపురం గ్రామంలో పైలట్ ప్రాజెక్టులో భాగంగా నిర్వహిస్తున్న సర్వేను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. సర్వే నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులు అధికారులకు సహకరిస్తున్న తీరును అభినందించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులు, పాఠశాల విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలను పరిశీలించారు. సిబ్బంది పనితీరును అభినందించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, అంగన్‌వాడీ భవనానికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామంలో రేషన్ దుకాణం లేకపోవడంతో కాల్వపల్లికి వెళ్లాల్సి వస్తోందని సర్పంచ్ మెండు రత్నమాల కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా.. రేషన్ దుకాణం ఏర్పాటుకు సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బసంతాపురాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సర్పంచ్‌కు సూచిస్తూ అభినందించారు.

## కొడకంచి తెలుగు ఉపాధ్యాయుడికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**




జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కవి మొగలిమాలకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించింది. ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బాబురావు, డాక్టర్ విజయలక్ష్మి, రమేష్‌బాబు తదితరులు మొగలిమాలను పురస్కారం, జ్ఞాపిక, ప్రశంసాపత్రం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌గౌడ్, ఉపాధ్యాయ బృందం మొగలిమాలను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## స్పీకర్‌పై వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు

**తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలి**

**కరీంనగర్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**



అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తెలిపారు. మంగళవారం కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్పీకర్ దళిత వర్గానికి చెందిన ప్రజాప్రతినిధి అని, ఆయనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం దళిత సమాజాన్ని అవమానించడమేనన్నారు. తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలని, ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ క్షమాపణ చెప్పాలని కోరారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి ప్రతి ఒక్కరూ గౌరవం ఇవ్వాలని కాంగ్రెస్ నేతలు సూచించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ వరాల నరసింగం, నగర కాంగ్రెస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడు అహ్మద్ అలీ, కాంగ్రెస్ నాయకులు జీడి రమేష్, చింతల కిషన్, మాదాసు శ్రీనివాస్, బొమ్మరాతి సాయికృష్ణ, కూడలి శ్రీధర్, తిరుపతి, ముద్దసాని క్రాంతి, పెంట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హమారా ప్రసాద్‌ను అరెస్టు చేయాలంటూ బీఎస్పీ ర్యాలీ

### అంబేద్కర్‌పై వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి విలేకరి):**




డా. బీఆర్ అంబేద్కర్‌పై హమారా ప్రసాద్ చేసినట్లు పేర్కొంటున్న అవమానకర వ్యాఖ్యలను నిరసిస్తూ బీఎస్పీ నాయకుడు నాగరాజ్ ఆధ్వర్యంలో హఫీజ్‌పేట్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టి, హమారా ప్రసాద్‌ను వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమానికి వివిధ రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. బీఎస్పీ నాయకులు భగవాన్‌దాస్, ఎం.డి. జలీల్, జి. శ్రీను, పి. చిన్న, చంద్రశేఖర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల కుప్పగా కంగ్టి మండలం

### పట్టించుకోని అధికారులపై ప్రజల ఆగ్రహం

**కంగ్టి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

: కంగ్టి మండలంలోని పలు గ్రామాల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధిదీపాల సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీరు సక్రమంగా అందక తాగునీటి కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని మహిళలు చెబుతున్నారు. గ్రామాల్లోని ప్రధాన రహదారులు గుంతలమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వర్షాకాలంలో బురద, ఎండాకాలంలో దుమ్ముతో అవస్థలు పడుతున్నామని పేర్కొన్నారు. డ్రైనేజీ సక్రమంగా లేక మురుగునీరు రోడ్లపైకి చేరి దోమల బెడద పెరిగిందన్నారు. వీధిదీపాలు వెలగక రాత్రివేళ గ్రామాలు చీకట్లో మగ్గుతున్నాయని, మహిళలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే గ్రామాల్లో పర్యటించి సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని ప్రజలు హెచ్చరించారు.

## చలో హైదరాబాద్‌ను విజయవంతం చేద్దాం

### ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పిలుపు



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల హక్కుల సాధన కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు పటాన్‌చెరులో పోస్టర్‌ను ఆవిష్కరించారు. వేతన సవరణ, పెండింగ్ డీఏలు, బిల్లుల చెల్లింపు, సీపీఎస్ రద్దు--ఓపీఎస్ పునరుద్ధరణ, ఆరోగ్య పథకం సమర్థవంతమైన అమలు తదితర డిమాండ్ల పరిష్కారం కోసం ఉద్యమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పీఆర్‌టీయూటీఎస్ నాయకులు విఠల్‌రెడ్డి, రామానుజం, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, ఎస్టీవో రాజిరెడ్డి, జనార్దన్, రంగయ్యనాయుడు, కిష్టయ్య పాల్గొన్నారు



## జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు

### ఫిర్యాదుపై స్పందించిన డీఎంహెచ్ఓ..

### అధికారులకు కాంగ్రెస్ నేత కృతజ్ఞతలు

**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, సిబ్బంది కొరతతో పాటు సూపరింటెండెంట్ డాక్టర్ భూక్యా రమేష్ వ్యవహారశైలిపై ఫిర్యాదు చేసినట్లు 28వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లింగంపెల్లి అన్వేష్ తెలిపారు. ఈ మేరకు జూలై 7న కరీంనగర్ జిల్లా డీఎంహెచ్ఓను కలిసి ఆసుపత్రిలోని సమస్యలను వివరించినట్లు పేర్కొన్నారు. తన ఫిర్యాదుపై స్పందించిన వైద్యారోగ్య శాఖ అధికారులు ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సమస్యలపై స్పందించి తనిఖీలు చేపట్టిన అధికారులకు అన్వేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఇల్లు కూలి వృద్ధురాలికి స్వల్ప గాయాలు

### కుమారుడిపై చర్యలు తీసుకోవాలని

### సామాజిక కార్యకర్తల డిమాండ్



**భువనగిరి, సెప్టెంబర్ 7 (తెలంగాణ వాణి విలేకరి):**

భువనగిరి పట్టణంలోని సమ్మద్ చౌరస్తాలో ఇంటి పైకప్పు కూలి సుమారు 100 ఏళ్ల వృద్ధురాలు బచ్చు సక్కుబాయికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం నుంచి బయటపడిన ఆమెను సామాజిక కార్యకర్తలు ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. వృద్ధురాలిని ఒంటరిగా వదిలి వెళ్లిన కుమారుడిపై వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం-2007 ప్రకారం చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు కొడారి వెంకటేష్, మహ్మద్ ఇంతియాజ్ తదితరులు ఆర్డీవో కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు. శిథిలావస్థలో ఉన్న ఇంటిని తొలగించాలని గతంలోనే మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం వృద్ధురాలిని రాయగిరిలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమంలో చేర్పించారు. వృద్ధురాలి సంరక్షణపై అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు కోరారు.

## ఎయిమ్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు

### బీబీనగర్ ఎయిమ్స్‌ను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందుతున్నాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన ఎయిమ్స్‌ను సందర్శించి వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ప్రస్తుతం 260 పడకలు అందుబాటులో ఉన్నాయని, మొత్తం 750 పడకల సామర్థ్యంతో ఎయిమ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరో ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. తక్కువ ఫీజులతో ఓపీ, ఇన్‌పేషెంట్ సేవలు అందుతున్నందున పేద, మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 25 ప్రధాన వైద్య విభాగాల్లో సేవలు అందుబాటులో ఉన్నాయని, దీర్ఘకాలిక వ్యాధులు, అత్యవసర వైద్యం అవసరమైన వారు ఎయిమ్స్‌ను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## ఫార్మ్ పాండ్ల పనులు పరిశీలించిన ఎంపీడీవో



**కోరుట్ల రూరల్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో చేపట్టిన ఫార్మ్ పాండ్ల పనులను ఎంపీడీవో రామకృష్ణ మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతిని తెలుసుకుని కూలీలతో మాట్లాడారు. ఫార్మ్ పాండ్ల పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి, కూలీల హాజరు, పనితీరు మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ రంజిత్‌రెడ్డి, వార్డు సభ్యుడు సురేష్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిమ్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు

### బీబీనగర్ ఎయిమ్స్‌ను పరిశీలించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
భువనగిరి జిల్లా బీబీనగర్‌లోని ఎయిమ్స్‌లో అత్యాధునిక వైద్య సేవలు అందుతున్నాయని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన ఎయిమ్స్‌ను సందర్శించి వైద్య సేవలు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ప్రస్తుతం 260 పడకలు అందుబాటులో ఉన్నాయని, మొత్తం 750 పడకల సామర్థ్యంతో ఎయిమ్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మరో ఆరు నెలల్లో పూర్తి స్థాయిలో సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. తక్కువ ఫీజులతో ఓపీ, ఇన్‌పేషెంట్ సేవలు అందుతున్నందున పేద, మధ్యతరగతి ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 25 ప్రధాన వైద్య విభాగాల్లో సేవలు అందుబాటులో ఉన్నాయని, దీర్ఘకాలిక వ్యాధులు, అత్యవసర వైద్యం అవసరమైన వారు ఎయిమ్స్‌ను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

## రాజ్యాంగ పదవులను గౌరవించాలి

### తాతా మధు వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలి: శ్రీనివాస్‌గౌడ్

**శంకరపట్నం, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**



శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ పదవుల పట్ల గౌరవలేమిని చూపుతున్నాయని టీపీసీసీ సభ్యుడు, మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. ప్రజలు ఎన్నుకున్న శాసనసభకు స్పీకర్‌గా ఉన్న వ్యక్తి పదవికి ప్రతి ఒక్కరూ గౌరవం ఇవ్వాలని అన్నారు. దళిత సమాజానికి చెందిన వ్యక్తి స్పీకర్‌గా ఉండటాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం తగదని పేర్కొన్నారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నేతలు వ్యక్తిగత విమర్శలకు స్వస్తి పలికి ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని సూచించారు.

## ఎఫ్‌పీవో సభ్యులకు ఈక్విటీ గ్రాంట్ సర్టిఫికెట్ల పంపిణీ



**నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
తాండూర్ కిష్టాపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం (ఎఫ్‌పీవో) సభ్యులకు ఈక్విటీ గ్రాంట్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షుడు ఆకిడి గంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు ఒక్కొక్కరికి రూ.2,000 చొప్పున అందించిన గ్రాంట్‌కు సంబంధించిన సర్టిఫికెట్లను అందజేశారు. ఎఫ్‌పీవో ద్వారా రైతులు సంఘటితమై వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందవచ్చని నిర్వాహకులు తెలిపారు. రైతులంతా ఎఫ్‌పీవోలో చేరి సంఘటితంగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు, ఎఫ్‌పీవో సభ్యులు, సహకార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలి



**మెదక్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
: పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, సహజ రంగులతో తయారు చేసిన వినాయక విగ్రహాలనే ప్రతిష్ఠించాలని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో టీజీపీసీబీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై అవగాహన గోడపత్రికలను ఆవిష్కరించి, విగ్రహాల పంపిణీని ప్రారంభించారు. పీవోపీ, రసాయన రంగులతో తయారు చేసిన విగ్రహాలను చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి వనరులు కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు. సహజంగా నీటిలో కలిసిపోయే మట్టి విగ్రహాలను వినియోగించి పర్యావరణహితంగా గణేశ్ చవితి వేడుకలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్, టీజీపీసీబీ అధికారి మాధురి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఆర్వో రామచంద్ర రాజు, జిల్లా కాలుష్య నియంత్రణ మండలి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 479 మంది విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై అవగాహన

**మెదక్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
హవేలీ ఘనపూర్ మండలంలోని బూర్గుపల్లి, కూచినపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో 479 మంది విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బేటీ బచావో--బేటీ పడావోలో భాగంగా ఏబీసీ 3.0 అవేర్‌నెస్ బిహేవియర్ క్యాంపెయిన్ ద్వారా ఈ కార్యక్రమం చేపట్టారు. లైఫ్ స్కిల్స్ ట్రైనర్, ఏబీసీ 3.0 ప్రాజెక్ట్ డైరెక్టర్ సునీత రాకేష్ కొత్రపాటి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో బాధ్యతాయుతమైన, సురక్షితమైన, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందించడమే కార్యక్రమం లక్ష్యమన్నారు. వ్యక్తిత్వ వికాసం, స్వీయ అవగాహన, బలాలు--బలహీనతలను గుర్తించడం, సరైన నిర్ణయాలు తీసుకోవడం, ఇతరుల ప్రభావానికి లోనుకాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించినట్లు



తెలిపారు. చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 సేవలపై కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ వెల్ఫేర్ అధికారి హేమ భార్గవి, పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్, మధుమోహన్, మహిళా శిశు సంక్షేమ శాఖకు చెందిన సంకల్ప్ హబ్ నాగమణి, ఉపాధ్యాయులు సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన ఏఈఓ

**కోహెడ, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి విలేఖరి):**



సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెల్ల గ్రామంలో వరి పంట పొలాలను ఏఈఓ శివకుమార్ పరిశీలించారు. ప్రస్తుతం వరి పంట పీలక, చిరుపొట్ట దశలో ఉండటంతో కాండం తొలిచే పురుగు (స్టెమ్ బోరర్), ఉల్లికోడు ఉధృతి పెరిగే అవకాశం ఉందని రైతులకు సూచించారు. కాండం తొలిచే పురుగు ఆశించినప్పుడు మధ్యకాడ ఎండిపోవడం, హార్ట్‌బ్లైట్ లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అధికంగా నత్రజని ఎరువులు వినియోగించకుండా సమతుల్య ఎరువుల యాజమాన్యం పాటించాలని, పురుగు లక్షణాలు కనిపిస్తే వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మందులు పిచికారీ చేయాలని సూచించారు. పంటను నిరంతరం పరిశీలిస్తూ సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని రైతులను కోరారు.

## టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ



**కొమురవెల్లి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం పోసాన్‌పల్లిలో మహిళలకు నిర్వహించిన టైలరింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు ఆర్ఎస్ఈటీఐ సిద్దిపేట డైరెక్టర్ గేము నాయక్, సర్పంచ్ నర్సింహులు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలు శిక్షణ ద్వారా పొందిన నైపుణ్యాలను వినియోగించుకుని స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ నాగరాజు, ప్రశాంత్, జేపీవో జావేద్, సీసీ కవిత, శిక్షణార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడల్లో కట్కూర్ విద్యార్థుల సత్తా...



**అక్కన్నపేట సెప్టెంబర్ 08 (తెలంగాణ వాణి ఆర్ సి)**
సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గౌరవెల్లి వేదికగా నిర్వహించిన పాఠశాల క్రీడా సమాఖ్య మండల స్థాయి క్రీడా పోటీల్లో కట్కూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వివిధ క్రీడాంశాల్లో పలు బహుమతులు సాధించి పాఠశాలకు, గ్రామానికి కీర్తి తీసుకొచ్చారు. వాలీబాల్ సీనియర్ బాలుర విభాగంలో ప్రథమ బహుమతి, ఖోఖో సీనియర్ బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి, ఖోఖో జూనియర్ బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి, ఖోఖో జూనియర్ బాలుర విభాగంలో ద్వితీయ బహుమతి, కబడ్డీ సీనియర్ బాలుర విభాగంలో వరుసగా మూడో ఏడాది ప్రథమ బహుమతి సాధించి హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయడం విశేషమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సిహెచ్.రఘు, వ్యాయామ ఉపాధ్యాయుడు విజయ్ డేవిడ్ తెలిపారు. విద్యార్థుల విజయానికి కృషిచేసిన ఉపాధ్యాయులు ఆడెపు మహేందర్, తిప్పర్తి నాగేశ్వర్‌రావునుఅభినందించారు.విద్యార్థుల విజయంపై కట్కూర్ గ్రామ సర్పంచ్ బాలరాజు తో పాటుయువజనసభ్యులు,గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినీ విద్యార్థులకుఅభినందనలు తెలిపారు.

## రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

### కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి :సెప్టెంబర్, 08(తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి, అంతర్గాం మండలాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్, భూముల రీ సర్వే ప్రక్రియలను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గుడిపల్లి గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియ, పాఠశాల, నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ అనంతరం అంతర్గాం మండలం సోమనపల్లిలో రీ సర్వే పనులను పరిశీలించారు. రైతులకు ముందుగానే సమాచారం అందించి, వారి సమక్షంలో భూ హద్దులు, కోఆర్డినేట్లను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు, రీ సర్వే ద్వారా రైతులకు భూములపై స్పష్టమైన హక్కులు కల్పించేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## బ్రాహ్మణ సేవలో యేలూరి శ్రీనివాసరావుకు కీలక బాధ్యత



**బోడుప్పల్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
అఖిల బ్రాహ్మణ వికాస్ సమితి బోడుప్పల్ అధ్యక్షుడు యేలూరి శ్రీనివాసరావు బ్రాహ్మణ ఆర్గనైజేషన్ ఫర్ సోషల్ సర్వీస్ (బీఓఎస్ఎస్) అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం బోడుప్పల్‌లో సమితి ప్రతినిధులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఇస్రోకు చెందిన నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌లో ఇంజనీర్‌గా 36 ఏళ్లపాటు సేవలందించిన శ్రీనివాసరావు ఇటీవల పదవీ విరమణ చేశారు. గత 23 ఏళ్లుగా బ్రాహ్మణ సమాజ సేవలో కొనసాగుతున్న ఆయన 2018 నుంచి అఖిల బ్రాహ్మణ వికాస్ సమితి అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కొత్త బాధ్యతలతో బ్రాహ్మణ సమాజ సంక్షేమం, సంస్థాగత అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని సమితి ప్రతినిధులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో నందకుమార్ జోషి, శివకామేశ్వరరావు, మురళీకృష్ణ, సుబ్బారావు, శంకరమంచి శివ తదితరులు పాల్గొని శ్రీనివాసరావును అభినందించారు.

## బీఆర్ఎస్ తీరుపై కాంగ్రెస్ నిరసన



**పెద్దపల్లి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
: శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ నేతలు చేసినట్లు ఆరోపిస్తున్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ అంతర్గాం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. మండల కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి మానవహారం నిర్వహించి, అనంతరం బీఆర్ఎస్ జెండాను దహనం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం కిరణ్‌గౌడ్ మాట్లాడుతూ.. స్పీకర్‌పై వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై చర్యలు తీసుకోవాలని, కేసీఆర్‌పై కూడా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పేలా కాంగ్రెస్ శ్రేణులు పనిచేస్తాయని అన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి పెండ్యాల మహేష్, మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం, డీసీసీ జనరల్ సెక్రటరీ పూదరి గౌడ్, కాంగ్రెస్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

**నాంపల్లి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



: ఉద్యోగుల ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ నెల 10న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో టీజీజేఏసీ, టీఎస్‌యూటీఎఫ్, ఎంజేపీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' సభను విజయవంతం చేయాలని టీఎస్‌యూటీఎఫ్ ఎంజేపీ శాఖ రాష్ట్ర కార్యదర్శి కొండ్రపల్లి శ్రీను పిలుపునిచ్చారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ పునరుద్ధరించాలని, పెండింగ్ డీఏలు విడుదల చేయాలని, పీఆర్సీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. గురుకుల ఉపాధ్యాయులకు ఈహెచ్ఎస్ వర్తింపజేయడంతో పాటు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, ప్రత్యేక వార్డెన్లు, కేర్‌టేకర్లను నియమించాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని శ్రీను విజ్ఞప్తి చేశారు.



## శంకరపట్నంలో బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

**శంకరపట్నం, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో శంకరపట్నం మండలానికి చెందిన బీఆర్ఎస్ నేతలను కేశవపట్నం పోలీసులు మంగళవారం ఉదయం ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన తమను అరెస్ట్ చేయడాన్ని మండల పార్టీ అధ్యక్షుడు ఖండించారు. అరెస్టులతో నిరసనలను అడ్డుకోలేరని, శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని పేర్కొన్నారు. ఆయనతో హుజురాబాద్ ఏఎంసి మాజీ చైర్మన్ కల్లూరి పోచయ్య, నాయకులు గుర్రం శ్రీకాంత్, తాళ్లపల్లి శ్రీనివాస్, మొలుగూరి శ్రీనివాస్, యువజన, విద్యార్థి విభాగాల నాయకులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళతో ఇంటింటా సౌభాగ్యం



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిది**
మమత) నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మరో కుటుంబానికి సొంత గూడు సమకూరింది. జవహర్‌నగర్ డివిజన్‌లో పడకంటి గౌతమికి మంజూరైన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొంతగాని శాంతికోటేశ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశంలో పాల్గొన్నారు. గౌతమి కుటుంబ సభ్యులను నూతన ఇంటిలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంతింటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేద కుటుంబాలకు భరోసాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యువరాజు, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మాట్ల వినయ్‌కుమార్, ఎర్రగుండ్ల వెంకటేశ్వర్, మంద ఆనంద్, రమణ, శ్రీదేవి, లక్ష్మి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై వ్యాఖ్యలకు కాంగ్రెస్ నిరసన



**ఎండపల్లి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఆయన మాతృమూర్తిపై బీఆర్ఎస్ నేతలు చేసినట్లు ఆరోపిస్తున్న అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఎండపల్లి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజారంపల్లిలో నిరసన చేపట్టారు. వివేకానంద విగ్రహం కూడలి వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాజీ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వాలని, బాధ్యతాయుతమైన భాషను ఉపయోగించాలని అన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వారికి మద్దతు ఇస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ సమాజానికి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ నిరసన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేష్, సర్పంచ్ గొల్లపల్లి మల్లేశం, సూరారం కొమురమ్మ శ్రీనివాస్, పడిదం లావణ్య మొగిలి, జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి రమేష్, గెల్లు శ్రీనివాస్, వడ్కాపూర్ రవి, మంథని లచ్చయ్య, రవీందర్, రాకేష్, రఘు, దిలీప్, సంతోష్, మహేష్, అఫ్రోజ్, మల్లేష్, అశోక్, రాజయ్య, రవితో పాటు యువజన, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్‌కు సంపూర్ణ మద్దతు

**వేములవాడ, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**
తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 10న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఉపాధ్యాయుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి గొంటి రవి మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. పీఆర్సీ, ఆరు పెండింగ్ డీఏలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, హెల్త్ కార్డుల జారీ వంటి సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## స్పీకర్‌కు తాతా మధు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**దేవరకొండ, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



: తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసినట్లు ఆరోపిస్తున్న అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు ముదిగొండ ఎల్లేష్ మాదిగ తెలిపారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిని అవమానించేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.తాతా మధుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 24 గంటల్లో స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే తాతా మధు ఇంటిని ముట్టడిస్తామని ఎల్లేష్ మాదిగ హెచ్చరించారు.

## పైలట్ ప్రాజెక్టు సర్వేను పరిశీలించిన కలెక్టర్



**రాజపేట, సెప్టెంబర్ 7 (తెలంగాణ వాణి విలేకరి)**

: యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం బసంతాపురం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా జరుగుతున్న సర్వే ప్రక్రియను పరిశీలించి, సర్వే విధానంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులు, విద్యార్థులతో మాట్లాడి సదుపాయాలను పరిశీలించారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ, అంగన్‌వాడీ భవనానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని సర్పంచ్ మెండు రత్నమాల కోరగా, సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వేకు రైతులు సహకరిస్తున్న తీరును కలెక్టర్ అభినందించారు. బసంతాపురం అభివృద్ధిలో సర్పంచ్, గ్రామస్థుల కృషిని ప్రశంసించి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ యువకులు మెండు భాస్కర్‌రెడ్డి, మెండు ఉపేందర్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బసంతాపురం గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల ఉపసర్పంచ్ గుల్లపల్లి రాజు గౌడ్ వార్డు మెంబర్లు మెండు ఉపేందర్ రెడ్డి వడ్లకొండ మాధవి గంధ మల్ల కవిత వడ్లకొండ రాములమ్మ ములకల పల్లి రమేష్ మరియు గ్రామ పెద్దలు మెండు మధుసూదన్ రెడ్డి మెండు మహేందర్రెడ్డి మెండు చిన్నా నరసింహారెడ్డి మెండు సాయికుమార్ రెడ్డి గంధ మల్ల బాలకృష్ణ గౌడ్ గుల్లపల్లి వినయ్ గౌడ్ వడ్లకొండ మహేష్ బాబు వివో మెండు పల్లవి లు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో కదం తొక్కిన గులాబీ మహిళా దండు



**పటాన్‌చెరు, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**

అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై దాడిని నిరసిస్తూ పటాన్‌చెరులో బీఆర్ఎస్ మహిళా శ్రేణులు భారీ ఆందోళన చేపట్టాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆయన సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్‌రెడ్డి నేతృత్వంలో పెద్ద సంఖ్యలో మహిళా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదమ్మ మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును అడ్డుకోవడం సరికాదన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు దాడి చేశారని ఆరోపిస్తూ, ఘటనపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై కేసులు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు పోరాటాలు కొత్త కాదని, ప్రజా సమస్యలపై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. కాంగ్రెస్ శ్రేణులు తమ శాంతియుత నిరసనను అడ్డుకునేందుకు ప్రయత్నించాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. రానున్న రోజుల్లో ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బీఆర్ఎస్ శ్రేణులు ప్రకటించాయి.

## ఇల్లందకుంట పాఠశాలలో అక్షరాస్యత దినోత్సవం



**ఇల్లందకుంట, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా ఇల్లందకుంట పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సామాజికవేత్త, రిటైర్డ్ ఉపాధ్యాయుడు డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ ఆధ్వర్యంలో 'అక్షరాస్యత--సామాజిక అభివృద్ధి' అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. 8, 9, 10వ తరగతులకు చెందిన సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శంకర్ నారాయణ డిక్షనరీలను బహుమతులుగా అందజేశారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏటా మెరిటోరియల్ స్కాలర్‌షిప్‌లు, ప్రతిభా పోటీలు నిర్వహిస్తూ విద్యార్థులను ఉన్నత చదువుల వైపు ప్రోత్సహిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు కే. జయప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండ సత్యం, జి. అన్నపూర్ణ, కే. శంకర్, జె. రాధికారాణి, ఏ. సురేష్, డి. ఉమాదేవి, ఎం. ఐలయ్య, సిహెచ్. రామకృష్ణ, జి. శైలజ, ఆర్. దేవేందర్, ఎం. స్రవంతి, వనిత, డి. పరమేష్, విశ్వతేజ తదితరులతో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై వ్యాఖ్యలకు నిరసన

### కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడికి ఇల్లందకుంట కాంగ్రెస్ ఎస్సీ సెల్ నేతల యత్నం

**ఇల్లందకుంట, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



అసెంబ్లీ స్పీకర్‌పై బీఆర్ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ఇల్లందకుంట మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నాయకులు కేసీఆర్ ఫామ్‌హౌస్ ముట్టడికి బయలుదేరారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం శాసనసభ గౌరవానికి భంగం కలిగించేలా ఉందని వారు ఆరోపించారు. ఫామ్‌హౌస్ వైపు వెళ్తున్న నాయకులను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకుని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు డిమాండ్ చేశారు. రాజ్యాంగ పదవుల గౌరవాన్ని కాపాడేందుకు తమ నిరసనలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కనుమల్ల సంపత్, గూడెపు ఓదెలు, భోగం చిరంజీవి, భోగం సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## భార్య పేరుకే 'ఉప' పదవి.. భర్తదే అసలు పెత్తనం!

- ముంజంపల్లి పంచాయతీలో 'షాడో' పాలనపై ఆరోపణలు
- అధికారిక కార్యక్రమాల్లో ఉపసర్పంచ్ విజయ స్థానంలో భర్త లచ్చయ్య ప్రత్యక్షం
- అధికారుల సమక్షంలోనే నిబంధనల ఉల్లంఘన జరుగుతోందంటున్న గ్రామస్తులు



**ఎండపల్లి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**

మహిళలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి, స్థానిక పాలనలో వారి భాగస్వామ్యాన్ని పెంచాలనే ఉద్దేశంతో అమలు చేస్తున్న రిజర్వేషన్ల లక్ష్యం ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి గ్రామపంచాయతీలో నీరుగారుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధిగా మహిళ ఎన్నికైనప్పటికీ.. ఆమె స్థానంలో భర్త అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటూ పంచాయతీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో గ్రామంలో 'షాడో పాలన'పై చర్చ జరుగుతోంది.

**ఉపసర్పంచ్ స్థానంలో భర్త ప్రత్యక్షం**

ముంజంపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్‌గా మల్యాల విజయ ఎన్నికయ్యారు. అయితే పంచాయతీకి సంబంధించిన పలు వ్యవహారాల్లో ఆమెకు బదులుగా ఆమె భర్త మల్యాల లచ్చయ్య చురుగ్గా వ్యవహరిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. తాజాగా మండల అధికారులు హాజరైన ఓ అధికారిక కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ స్థానంలో ఆమె భర్త లచ్చయ్య వేదికపై కూర్చోవడం చర్చకు దారితీసింది.



**అధికారుల సమక్షంలోనే ఘటన**

సదరు కార్యక్రమంలో సర్పంచ్ సింగిరెడ్డి లింగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలసాని రాముగౌడ్‌తో పాటు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అన్వేష్ పాల్గొన్నట్లు స్థానికులు తెలిపారు. అయితే అధికారిక హోదా లేని వ్యక్తి ప్రజాప్రతినిధి స్థానంలో వేదికపై ఉండటంపై అధికారులు ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయకపోవడం పట్ల గ్రామస్తులు ప్రశ్నలు సంధిస్తున్నారు. ప్రజాప్రతినిధి స్థానంలో ఆమె భర్త పాల్గొనడం నిబంధనలకు అనుగుణమేనా? అధికారులు దీనిపై ఎందుకు స్పందించలేదు? అనే అంశాలపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**'భార్యకు పదవి.. భర్తకు పెత్తనం'?**

ఉపసర్పంచ్ విజయ కేవలం రికార్డులు, సంతకాలకే పరిమితమై, పంచాయతీ వ్యవహారాల్లో ఆమె భర్తే అసలు నిర్ణయాలు తీసుకుంటున్నారనే ఆరోపణలు గ్రామంలో వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు అధికారికంగా స్పందించాల్సి ఉంది. మహిళా ప్రజాప్రతినిధుల అధికారాలను వారి కుటుంబ సభ్యులు వినియోగించకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ముంజంపల్లి పంచాయతీలో జరుగుతున్న పరిణామాలపై పంచాయతీరాజ్ ఉన్నతాధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించేనా?**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాల్సి ఉంటుందని, వారి స్థానంలో కుటుంబ సభ్యులు వ్యవహరించడంపై అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా, మండల స్థాయి అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

## అత్యవసర ఆపరేషన్‌కు రూ.3 లక్షల ఎల్‌ఓసీ

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**



ములకలపల్లి మండలం ములకలపల్లి గ్రామానికి చెందిన మిరియాల రమాదేవి హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా, అత్యవసర ఆపరేషన్‌కు అవసరమైన రూ. 3 లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మంజూరు చేయించారు. రమాదేవి కుటుంబం ఆర్థిక ఇబ్బందులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించి ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టారు. మంజూరైన ఎల్‌ఓసీ చెక్కును నిమ్స్‌లో రమాదేవి కుటుంబ సభ్యులకు అందజేసి, ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నియోజకవర్గ బాధితులను పరామర్శించి, అవసరమైన వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

## త్రాగునీటికి గోదావరి, సాగర్ జలాలకు ప్రాధాన్యం





**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ఖమ్మం బ్యూరో):**

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో గోదావరి, సాగర్ జలాలను త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ వినియోగించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. మంగళవారం ఏదులాపురం పరిధిలోని పల్లెగూడెం ఎన్ఎస్‌పీ కాలువ లింక్ కెనాల్ పునరుద్ధరణ పనులను, రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం డీప్‌కట్ వద్ద నీటి ప్రవాహాన్ని కలెక్టర్ పరిశీలించారు. కాలువలు, తూములు, రెగ్యులేటర్లు, చెరువులకు చేరుతున్న నీటి ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, నీటి సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి లభ్యతను బట్టి చెరువులను నింపేందుకు సమన్వయంతో పనిచేయాలని, అవసరమైన కాలువ, తూము మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పర్యటనలో ఇరిగేషన్ అధికారులు, ఆర్డీవో, తహసీల్దార్లు, మున్సిపల్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో భార్యపై కత్తితో దాడి

### భార్యకు తీవ్ర గాయాలు.. ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

**టేకులపల్లి, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి)**



మద్యం మత్తులో భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలో భర్త సీతారాం తన భార్య మాలోత్ బాజీ (62)పై కత్తితో దాడి చేసిన ఘటన టేకులపల్లి మండలం బొమ్మనపల్లి మంగ్యాతండాలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. దాడిలో బాజీ తలకు తీవ్ర గాయమై రక్తస్రావం కావడంతో కుటుంబ సభ్యులు 108కు సమాచారం అందించారు. ఈఎంటీ అశోక్, పైలట్ నాగేశ్వరరావు ఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించి, బాధితురాలిని 108లో కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## హామీలు 1000 రోజులైనా అమలు చేయరా?

### అంబేడ్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ వినతిపత్రం

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి):**

అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా హామీలను అమలు చేయలేదని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన వారంరోజుల ఆందోళనల ముగింపులో భాగంగా మంగళవారం అశ్వారావుపేటలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, అనంతరం ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ.. హామీల అమలును ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం, మహిళా ఎమ్మెల్యేలపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు, అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన, విద్యార్థి, రైతు విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పటాన్ చెరు లో ఉద్రిక్తత

### ఇరువర్గాల ర్యాలీ లతో వేడెక్కిన రాజకీయం



**పటాన్ చెరు, సెప్టెంబర్ 8, (తెలంగాణ వాణి):**

పటాన్ చెరు లో మంగళ వారం బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ లు వేర్వేరుగా ర్యాలీల కు పిలుపు ఇవ్వడంతో పట్టణం లో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. ఒక వైపు నుంచి గులాబీ మహిళా దండు కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్శాసన పర్వాన్ని ఎండగడుతూ ర్యాలీ తీసింది. ఇదే సమయంలో మరో వైపు నుండీ కాంగ్రెస్ పార్టీ ర్యాలీ తీసింది. దీంతో రెండు వర్గాలు ఎదురెదురు పడడంతో పోటా పోటీగా నినాదాలు చేసుకున్నారు. తమ శాంతియుత నిరసనను గుండాగిరి తో అడ్డుకున్న కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నాయని బి ఆర్ టీ అంటుండగా మీరే రెచ్చగొట్టారని కాంగ్రెస్ శ్రేణులు చెబుతున్నారు. పటాన్ చెరు వేదికగా రేవంత్ ప్రభుత్వానికి చెమటలు పట్టించిన పటాన్ చెరు బిఆర్ఎస్ కార్యకర్తలు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి నేతృత్వంలో కదిలిన గులాబీ మహిళా శ్రేణులు. బి ఆర్ ఎస్ మహిళ శాసన సభ్యురాళ్ల పై దాడి సిగ్గుచేటన్నారు. దురహంకార ప్రభుత్వానికి త్వరలో చరమగీతం తప్పదని వారు హెచ్చరించారు.

## మహిళా ఎమ్మెల్యేలపై దాడి అమానుషం



**పెద్ద శంకరంపేట, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి)**

అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన నివాసంలో నిర్వహించిన బీఆర్ఎస్ మండల నాయకుల సమావేశంలో మాట్లాడారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అమానుషమని ఆరోపిస్తూ, ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన ఆరోపించారు. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు పలు సమస్యలతో ఆందోళనలు చేస్తున్నారని, ఎరువుల కొరత, విద్యుత్ సమస్యలు నెలకొన్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలను కొనసాగిస్తామని శ్రీనివాస్ తెలిపారు.

## నాయిని చెరువులో గణేష్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



**జమ్మికుంట, సెప్టెంబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**

శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నాయిని చెరువు వద్ద గణేష్ విగ్రహాల నిమజ్జనానికి చేపట్టాల్సిన ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ దిలీప్, కమిషనర్ గుట్టల మల్లికార్జునస్వామి సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. నిమజ్జన ప్రాంతంలో భద్రత, పారిశుద్ధ్యం, విద్యుత్, తాగునీరు, ఇతర మౌలిక వసతులపై అధికారులతో సమీక్షించారు. నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీసు, అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముంతాజ్ అలీ జావేద్, గౌరవ కౌన్సిలర్లు, హుజురాబాద్ ఏసీపీ మాధవి, సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై, తహసిల్దార్ గడ్డం సుధాకర్, మున్సిపల్ ఏఈ వికాస్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్, ఆర్ఐ శంకర్, విద్యుత్ శాఖ ఏఈ శంకరయ్య, సీఎల్ఐ మునీష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# రకుల్ ప్రీత్ సింగ్ రీ-ఎంట్రీకి రెడీనా..



### ఏడాదిన్నర తర్వాత మళ్లీ జిమ్‌లోకి, అసలు కారణం ఇదే!

సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్ల కెరీర్‌కు ఎప్పుడు బ్రేక్ వస్తుందో చెప్పడం కష్టం. ఒకప్పుడు వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్లుగా వెలిగిన వారు.. ఆ తర్వాత ఒక్కసారిగా సినిమాలకు దూరమై ప్రేక్షకులకు కనిపించకుండా పోతుంటారు. ప్రస్తుతం యంగ్ హీరోయిన్ల హవా కొనసాగుతుండటంతో పలువురు సీనియర్ హీరోయిన్లకు అవకాశాలు తగ్గుతున్నాయి. కొందరు పెళ్లి చేసుకుని కుటుంబ జీవితంలో స్థిరపడుతుండగా.. మరికొందరు బిజినెస్, ఇతర రంగాలపై ఫోకస్ పెడుతున్నారు. ఇదే సమయంలో ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్ పేరు మరోసారి వార్తల్లోకి వచ్చింది. సినిమాలకు కొంతకాలంగా దూరంగా ఉన్న ఈ బ్యూటీ.. దాదాపు ఏడాదిన్నర తర్వాత మళ్లీ స్ట్రెంత్ ట్రైనింగ్ వర్కౌట్స్ ప్రారంభించారు. జిమ్‌లో కష్టపడుతున్న వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో.. రకుల్ మళ్లీ సినిమాల్లోకి రాబోతున్నారా? అనే చర్చ మొదలైంది.రకుల్ ప్రీత్ సింగ్‌కు తెలుగు ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. కాలేజీ రోజుల్లోనే మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. 2009లో కన్నడ చిత్రం ‘గిల్లి’తో హీరోయిన్‌గా సినీ ప్రయాణం ప్రారంభించారు. ఆ తర్వాత తెలుగు, తమిళ చిత్రాల్లో నటిస్తూ తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో ‘కెరటం’ సినిమాతో పరిచయమైన రకుల్.. ‘వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్’ తో మంచి విజయాన్ని అందుకుని ఒక్కసారిగా టాలీవుడ్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారారు. అనంతరం పలువురు స్టార్ హీరోల సరసన నటించి వరుస అవకాశాలను సొంతం చేసుకున్నారు. తన గ్లామర్‌తో పాటు నటనతోనూ ఆకట్టుకున్న రకుల్.. టాలీవుడ్‌లో అగ్ర కథానాయికల జాబితాలో చోటు సంపాదించారు. తెలుగుతో పాటు బాలీవుడ్‌లోనూ సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్.. ప్రస్తుతం హిందీ చిత్రాలపై ఎక్కువగా ఫోకస్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే సమయంలో తన వ్యక్తిగత జీవితంలోనూ కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. తాను ప్రేమించిన బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీని రకుల్ వివాహం చేసుకున్నారు. పెళ్లి తర్వాత వ్యక్తిగత జీవితానికి కూడా సమయం కేటాయిస్తూ కెరీర్‌ను కొనసాగిస్తున్నారు.అయితే కొంతకాలంగా ఆమె సినిమాల్లో పెద్దగా కనిపించకపోవడంతో అభిమానులు రకుల్ కమ్‌బ్యాక్ కోసం ఎదురుచూస్తున్నారు. అయితే గతంలో తీవ్రమైన నడుము నొప్పి కారణంగా ఆమె కొంతకాలం విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. దీంతో వర్కౌట్స్‌కు కూడా దూరంగా ఉన్నారు.తాజాగా దాదాపు ఏడాదిన్నర విరామం తర్వాత మళ్లీ స్ట్రెంత్ ట్రైనింగ్ ప్రారంభించారు. నడుముకు బెల్ట్ ధరించి జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియోను రకుల్ షేర్ చేశారు.

## చిరంజీవి-వశిష్ఠ ఇద్దరూ వేరే ప్రాజెక్టులతో బిజీ..

### ‘విశ్వంభర’ రిలీజ్‌పై కొనసాగుతున్న సస్పెన్స్!



మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు వశిష్ఠ కాంబినేషన్‌లో తెరకెక్కిన భారీ సోషియో ఫాంటసీ చిత్రం ‘విశ్వంభర’పై మరోసారి చర్చ మొదలైంది. భారీ అంచనాలతో తెరకెక్కిన ఈ సినిమా విడుదల విషయంలో ఇప్పటికీ స్పష్టత లేకపోవడంతో మెగా అభిమానుల్లో ఆసక్తితో పాటు కొంత అయోమయం కూడా నెలకొంది. ఒకవైపు చిరంజీవి తన తదుపరి ప్రాజెక్టులతో బిజీగా ఉంటే.. మరోవైపు దర్శకుడు వశిష్ఠ కూడా తన కొత్త సినిమాను అధికారికంగా ప్రకటించారు. చిరంజీవి-వశిష్ఠ కాంబినేషన్‌లో వచ్చిన ‘విశ్వంభర’ను మొదటి నుంచే భారీ స్థాయిలో తెరకెక్కించారు. సోషియో ఫాంటసీ కథాంశంతో రూపొందిన ఈ చిత్రంపై మెగా అభిమానుల్లో భారీ అంచనాలు ఏర్పడ్డాయి.

ఇప్పటికే విడుదలైన సినిమా ప్రచార కంటెంట్ కూడా ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచింది. ముఖ్యంగా చిరంజీవిని ఫాంటసీ ప్రపంచంలో సరికొత్తగా చూపించబోతున్నారనే ప్రచారం సినిమాపై హైప్‌ను పెంచింది.అయితే ఈ సినిమా తొలుత 2025 జనవరిలో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉండగా.. వివిధ కారణాలతో విడుదల వాయిదా పడింది. అనంతరం 2026 సమ్మర్‌లో విడుదల చేస్తారని ప్రచారం జరిగినప్పటికీ.. ఆ షెడ్యూల్ కూడా కార్యరూపం దాల్చలేదు.ప్రస్తుతం చిరంజీవి తన తదుపరి చిత్రం ‘కాకా’ కీలక షెడ్యూల్‌లో బిజీగా ఉన్నట్లు సమాచారం. దీంతో ‘విశ్వంభర’ కంటే ఆయన ఫోకస్ ప్రస్తుతం కొత్త ప్రాజెక్ట్‌పై ఉన్నట్లు కనిపిస్తోంది.

మరోవైపు దర్శకుడు వశిష్ఠ కూడా ఇప్పటికే నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞతో తన తదుపరి సినిమాను ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌పై కూడా ఇండస్ట్రీలో ఆసక్తి నెలకొంది. దీంతో ఒకే కాంబినేషన్‌లో మొదలైన ‘విశ్వంభర’ ప్రయాణంలో హీరో, దర్శకుడు ఇద్దరూ తమ తదుపరి ప్రాజెక్టుల వైపు వెళ్లిపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## థియేటర్లను షేక్ చేసిన సినిమా..




హిందీ చిత్రపరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించిన సినిమా ఫర్హాన్ అక్తర్ తెరకెక్కించిన దిల్ చాహతా హై. ఈ కల్ట్ క్లాసికల్ సినిమా విడుదలై 25 సంవత్సరాలు పూర్తైనప్పటికీ ఈ మూవీ పట్ల సినీ ప్రియుల క్రేజ్ మాత్రం తగ్గలేదు. ఇందులో ఆమిర్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్, అక్షయ్ ఖన్నా, ప్రీతి జింటా, సోనాలి కులకర్ణి , డింపుల్ కపాడియా ముఖ్య పాత్రలు పోషించారు. స్నేహం , ప్రేమ గురించి కొత్త పాఠాలను నేర్పుతూ, యువతరానికి ఎప్పటికీ ఇష్టమైన చిత్రంగా కొనసాగుతోంది. పావు శతాబ్దం క్రితం విడుదలైన కల్ట్ క్లాసిక్ ‘దిల్ చాహతా హై’ కథ, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నప్పటికీ, అక్షయ్ ఖన్నా సరసన కథానాయికగా నటించడానికి డింపుల్ కపాడియా మొదట్లో సంకోచించారు. ఆమె గతంలో అక్షయ్ ఖన్నా తండ్రి వినోద్ ఖన్నా సరసన కథానాయికగా నటించినందున, తనకంటే 18 ఏళ్ల చిన్నవాడైన నటుడితో రొమాంటిక్ సన్నివేశాల్లో నటించడం సముచితమూ కాదన్నా సందేహమే ఈ సంకోచానికి కారణం. స్క్రిప్ట్ చదవగానే ‘దిల్ చాహతా హై’లోని పాత్రను తాను తిరస్కరించినట్లు డింపుల్ కపాడియా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. తనకంటే 18 ఏళ్ల చిన్నవాడైన కథానాయకుడితో రొమాంటిక్ సన్నివేశాల్లో నటించడానికి ఆమె మొదట్లో సంకోచించారు. తెరపై ఇంత వయసు వ్యత్యాసంతో ఉన్న జంటను ప్రేక్షకులు ఎలా అంగీకరిస్తారోనన్న ఆందోళనే ఆమె అయిష్టతకు కారణమని వెల్లడించారు. ఈ క్లాసిక్ చిత్రం ఈ ఏడాది ఆగస్టులో విడుదలై 25 ఏళ్లు పూర్తి చేసుకుంది.తాను మొదట ఈ సినిమా ఆఫర్‌ను తిరస్కరించినట్లు నటి డింపుల్ కపాడియా వెల్లడించారు. తనకంటే చాలా చిన్నవాడైన హీరోతో ప్రేమలో పడే తార పాత్రను పోషించడానికి ఆమె మొదట సంకోచించారు. అయితే, కథలోని పటిష్టత, పాత్ర చిత్రణలోని లోతు చివరికి ఆమెను ఈ చిత్రంలో భాగం కావడానికి ఒప్పించాయని తెలిపింది. 2001లో విడుదలైన ఫర్హాన్ అక్తర్ తొలి దర్శకత్వ చిత్రం ‘దిల్ చాహతా హై’, అప్పటి వరకు వచ్చిన బాలీవుడ్ చిత్రాలకు పూర్తిగా భిన్నమైన రీతిలో వెండితెరపై స్నేహాన్ని, నగర జీవితాన్ని ఆవిష్కరించింది. ఈ చిత్రం, సినీ ప్రేమికులలో ఒక పెద్ద సంచలనాన్ని సృష్టించింది. సాంప్రదాయ చిత్రాల పద్ధతులను మార్చి, ఒక కొత్త ఒరవడిని సృష్టించిన ఈ ప్రేమ-స్నేహ చిత్రం, బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లను సాధించింది.

## ‘రంభ ఊర్వశి మేనక’ కలెక్షన్స్ జోరు




ఈమధ్య సీరియస్ రోల్స్, ఇంటెన్స్ డ్రామాలు చేస్తూ వచ్చిన అల్లరి నరేష్.. మళ్లీ తన సొంత ట్రాక్ అయిన ఫుల్ లెంగ్త్ ఎంటర్‌టైన్‌మెంట్ వైపు అడుగులేశారు. ఆడియన్స్ కూడా ఆయన నుంచి ఎక్కువగా ఆశించేది వింటేజ్ కామెడీ టైమింగే కావడంతో లేటెస్ట్ మూవీ ‘రంభ ఊర్వశి మేనక’పై రిలీజ్ ముందే క్రేజ్ ఏర్పడింది. ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో అవుట్ అండ్ అవుట్ కామెడీ ట్రాక్ లో ఈ సినిమా థియేటర్లలోకి వచ్చింది. మొదటి రోజు మార్నింగ్ షోస్ పడగానే కొన్ని చోట్ల మిక్స్‌డ్ టాక్ వినిపించినప్పటికీ, సినిమాలోని ఫన్ ఎలిమెంట్స్ కుర్రాళ్లతో పాటు ఫ్యామిలీస్ కి కనెక్ట్ అవ్వడం మొదలైంది. రొటీన్ కమర్షియల్ మాస్ సినిమాల మధ్య కాసేపు రిలాక్స్ అయి హాయిగా నవ్వుకునే స్పేస్ దొరకడంతో నెమ్మదిగా మౌత్ టాక్ బలపడింది. ముఖ్యంగా శనివారం, ఆదివారం నాటికి బీ, సీ సెంటర్లలో కూడా ఈవెనింగ్ షోలకు ఆక్యుపెన్సీలు మెరుగవుతూ వచ్చాయి. ఈ పాజిటివ్ వర్డ్ ఆఫ్ మౌత్ బాక్సాఫీస్ కలెక్షన్లలో కనిపిస్తోంది. మొదటి మూడు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 4.40 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసి డీసెంట్ వీకెండ్ నంబర్లను నమోదు చేసింది. మిక్స్‌డ్ టాక్ ప్రభావం కొంత ఉన్నప్పటికీ ఈ స్థాయి వసూళ్లు రాబట్టడం మామూలు విషయం కాదు. అల్లరి నరేష్ టైమింగ్‌కి, కామెడీ జానర్‌కు ఇంకా ఆ క్రేజ్ తగ్గలేదని చెప్పవచ్చు. సినిమాలో స్వర్గలోకం నేపథ్యం, రంభ, ఊర్వశి, మేనకలుగా కనిపించిన నటీమణులతో నరేష్ చేసిన కామెడీ ట్రాక్స్ కూడా హైలెట్ అయ్యాయి. లాజిక్కులు వెతక్కుండా కేవలం ఎంటర్‌టైన్‌మెంట్‌ను మాత్రమే ఎంజాయ్ చేసే ఆడియన్స్‌కు ఈ కంటెంట్ బాగా రీచ్ అయింది. చైతన్ భరద్వాజ్ అందించిన మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఆ ఫన్ మూడ్‌ను నిలబెట్టడంలో సాయపడ్డాయి. కథ పరంగా కన్ఫ్యూజన్ ఏమి లేదు, రన్‌టైమ్ తక్కువగా ఉండటం, నరేష్ తన మార్క్ కామెడీతో నెట్టుకురావడం సినిమాకు కలిసొచ్చింది.

## ఇండస్ట్రీకి గుడ్ బై చెప్పేస్తుందా?



లేడీ సూపర్ స్టార్ గా తనకంటూ చెరగని ముద్ర వేసుకున్న కథానాయిక అనుష్క శెట్టి. -అరుంధతి-, -భాగమతి-, -బాహుబలి- వంటి భారీ చిత్రాలతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న స్వీటీ గత కొంతకాలంగా వెండితెరకు.. మీడియా ప్రమోషన్లకు దూరంగా ఉండటం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అమ్మడు నటించిన చిత్రాలు విడుదలవుతున్నా? ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

తాజా సమాచారం ప్రకారం అనుష్క నటనా జీవితానికి ముగింపు పలకాలనే ఆలోచనలో ఉన్నట్లు పరిశ్రమలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం అనుష్క మలయాళంలో తెరకెక్కుతోన్న భారీ బడ్జెట్ జానపద చిత్రం -కథనార్: ది విల్డ్ సోర్సరర్- లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక చిత్రం ఫలితంపైనే అనుష్క భవిష్యత్తు ప్రణాళికలు ఆధారపడి ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గతంలో క్రమం తప్పకుండా వరుస సినిమాలు చేసిన అనుష్క ఇటీవల కాలంలో కథల ఎంపికలో అత్యంత జాగ్రత్త వహిస్తున్నారు. మనసుకు నచ్చిన, ప్రాధాన్యత ఉన్న పాత్రలకు మాత్రమే ఓకే చెబుతున్నారు. అయితే సినిమాల ఎంపిక తగ్గించడంతో పాటుగా ఆయా చిత్రాల ప్రచార వేదికలపై ఆమె కనిపించకపోవడం అభిమానులను కలవరపెడుతోంది. పర్సనల్ లైఫ్, ఫిట్‌నెస్ లైఫ్‌స్టైల్‌పై దృష్టి పెట్టడం వల్లే ఆమె గ్లామర్ ప్రపంచానికి కాస్త విరామం ఇచ్చారని కొందరు విశ్లేషిస్తున్నారు. -కథనార్- చిత్రం పాన్-ఇండియా స్థాయిలో అత్యంత అట్టహాసంగా విడుదల కానుంది. ఈ సినిమా కనుక బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయాన్ని సాధిస్తే అనుష్క కెరీర్‌ను మరికొంత కాలం కొనసాగించే అవకాశం ఉందంటున్నారు. ఒకవేళ ప్రాజెక్ట్ ఫలితం తారుమారైతే స్వీటీ పూర్తిస్థాయిలో చిత్ర పరిశ్రమకు గుడ్ బై చెప్పి, వ్యక్తిగత జీవితానికే ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం మొదలైంది. అనుష్క శెట్టి గ్లామర్ పాత్రలకే పరిమితం కాలేదు. లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో బాక్సాఫీస్ వద్ద హీరోలకు సమానంగా వసూళ్లు రాబట్టిన నటి. టాలీవుడ్, కోలీవుడ్‌లలో తిరుగులేని ఇమేజ్‌ను సంపాదించుకున్న అమ్మడు పరిశ్రమను వీడుతున్నారనే వార్తలు అభిమానులను నిరాశకు గురి చేస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా స్వీటీ తిరిగి పూర్తిస్థాయిలో సినిమాలు చేయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఏది ఏమైనా? -కథనార్- చిత్రం విడుదలయ్యే వరకు ఈ ప్రచారాలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. అనుష్క నిర్ణయం ఏదైనా? అమ్మడు మళ్లీ పూర్వ వైభవంతో వెండితెరపై మెరవాలని.. మరిన్ని పవర్‌ఫుల్ పాత్రలతో ప్రేక్షకులను అలరించాలని అభిమానులు మాత్రం బలంగా కోరుకుంటున్నారు.

## ‘మిర్జాపూర్: ది మూవీ’ బాక్సాఫీస్ జోరు..

### ఓపెనింగ్ వీకెండ్‌లో అదిరిపోయే వసూళ్లు!



ఓటీటీ ప్రపంచంలో సంచలనం సృష్టించిన ‘మిర్జాపూర్’ ఫ్రాంచైజ్‌కు ఉన్న క్రేజ్ ఏ స్థాయిలో ఉందో మరోసారి రుజువవుతోంది. తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ‘మిర్జాపూర్: ది మూవీ’ బాక్సాఫీస్ వద్ద స్ట్రాంగ్ ఓపెనింగ్‌ను సొంతం చేసుకుంది. విడుదలైన తొలి మూడు రోజుల్లోనే భారీ వసూళ్లు రాబడుతూ.. థియేట్రికల్ రన్‌పై ఆసక్తిని పెంచుతోంది. గుర్మీత్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పంకజ్ త్రిపాఠి, అలీ ఫజల్, దివ్యేందు, అభిషేక్ శుక్లా తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే ‘మిర్జాపూర్’ సిరీస్‌కు ఉన్న విపరీతమైన ఫ్యాన్ బేస్ ఈ సినిమాకు థియేటర్లలో మంచి అడ్వాంటేజ్‌గా మారినట్లు తెలుస్తోంది. ‘మిర్జాపూర్: ది మూవీ’కి ఓపెనింగ్ వీకెండ్‌లో ఆదివారం రోజు అత్యంత కీలకంగా మారింది. హాలిడే అడ్వాంటేజ్‌ను పూర్తిగా ఉపయోగించుకున్న ఈ చిత్రం.. మూడో రోజైన ఆదివారం ఏకంగా రూ.36.50 కోట్ల నెట్ కలెక్షన్స్ రాబట్టినట్లు తాజా బాక్సాఫీస్ గణాంకాలు చెబుతున్నాయి. ఇది సినిమా ఓపెనింగ్ వీకెండ్‌లో సాధించిన అత్యధిక సింగిల్ డే కలెక్షన్ కావడం విశేషం. తొలి రెండు రోజులతో పోలిస్తే ఆదివారం వసూళ్లు మరింత పెరగడం సినిమాకు పాజిటివ్ ట్రెండ్‌గా మారింది. వీకెండ్ పూర్తయ్యే సమయానికి రూ.100 కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ ఇస్తుందని ట్రేడ్ వర్గాల్లో అంచనాలు వ్యక్తమవుతున్నాయి. అదే జరిగితే ‘మిర్జాపూర్: ది మూవీ’కి ఇది మరింత బలమైన బాక్సాఫీస్ మైలురాయిగా నిలవనుంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S) Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com